సూర్య
నేటి దినపత్రిక
ఉత్తరాంధ్ర
ఆదివారం 19-5-2024 పేజీలు 5
www.suryaa.com
విశాఖ - అనకాపల్లి - అల్లూరి - మన్యం
విజయనగరం శ్రీకాకుళం




## అనంత పద్మనాభస్వామి
# చందనోత్సవానికి ఏర్పాట్లు పూర్తి



**పద్మనాభం, మే18, మేజర్‌న్యూస్:** పద్మనాభం గ్రామంలో వేంచేసియున్న అనంతపద్మనాభస్వామి చందనోత్సవం ఈ నెల 19న నిర్వహించనున్నట్లు ఆలయ ఈ.ఓ.నానాజీబాబు చెప్పారు. ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో జరగనున్న ఈ ఉత్సవానికి ఉత్సవ కమిటీ సభ్యులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసారు. అయితే విష్ణుమూర్తికి ప్రీతిమైన వైశాఖ మాసం కాబట్టి గత సంవత్సరం ఎంపీపీ రాంబాబు ఈ కార్యక్రమంను ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నూతనంగా చేపట్టారు. అలాగే ఈ సంవత్సరం కూడా ఉత్సవకమిటీ ఆధ్వర్యంలో ఈ చందనోత్సవంను నిర్వహిస్తున్నారు. ఆలయాన్ని మామిడి తోరణాలు, మిగతా 2లో

## స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద పటిష్ట
# భద్రతా ప్రమాణాలు పాటించాలి
### రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముకేశ్ కుమార్ మీనా.. జిల్లా కలెక్టర్, పోలీసు కమిషనర్‌తో కలిసి ఏయూ పరిధిలోని స్ట్రాంగ్ రూమ్‌ల తనిఖీ

**విశాఖపట్నం, మే 18, మేజర్‌న్యూస్:** ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద అన్ని రకాల భద్రతా ప్రమాణాలు పాటించాలని, పటిష్ట చర్యలు చేపట్టాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముకేశ్ కుమార్ మీనా పేర్కొన్నారు. అనుక్షణం అప్రమత్తంగా ఉండాలని, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా జాగ్రత్త వహించాలని జిల్లా అధికారులకు సూచించారు. ఏయూ ఇంజనీరింగ్ కళాశాల పరిధిలో ఏర్పాటు చేసిన ఈవీఎంల స్ట్రాంగ్ రూమ్‌లను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డా. ఎ. మల్లికార్జున, పోలీసు కమిషనర్ డా. ఎ. రవిశంకర్ తో కలిసి శనివారం ఉదయం ఆయన పరిశీలించారు. విశాఖపట్టణం పార్లమెంటుతో పాటు, ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించిన స్ట్రాంగ్ రూమ్‌లను తనిఖీ చేశారు. అక్కడ పరిస్థితులను గమనించారు. తలుపులకు వేసిన తాళాలను, వాటికున్న సీళ్లను సునిశితంగా పరిశీలించారు. అన్ని చోట్లా సీసీ కెమెరాలు ఉన్నాయా లేదా అన్ని రకాల జాగ్రత్తలు తీసుకున్నారా లేదా అనే అంశాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. తనిఖీ అనంతరం లాగ్ బుక్లో సంతకం చేశారు. మూడెంచల భద్రతను పాటించాలని, ఇక్కడి పరిస్థితులను నిరంతరం పర్యవేక్షించాలని కలెక్టర్ కు సూచించారు. అనధికార వ్యక్తులను స్ట్రాంగ్ రూమ్‌లు ఉన్న ప్రాంతంలోకి ఎట్టిపరిస్థితుల్లోనూ అనుమతించరాదని చెప్పారు. ఎలక్షన్ కమిషన్ నిబంధనల ప్రకారం అన్ని రకాల జాగ్రత్తలు వహించాలన్నారు. పర్యటనలో భాగంగా అక్కడి పరిస్థితులను, జిల్లా యంత్రాంగం తరపున చేపట్టిన చర్యలను సీఈవోకు కలెక్టర్, పోలీసు కమిషనర్ వివరించారు.ఆయన వెంట జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డా.ఎ. మల్లికార్జున, పోలీసు కమిషనర్ డా. ఎ. రవిశంకర్, జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్, ఆయా నియోజకవర్గాల ఆర్వోలు, ఇతర అధికారులు ఉన్నారు







# నయా ట్రెండ్ గురూ..
### ఓటు ఎందుకు వేయలేదు.. డబ్బులు వెనక్కి ఇచ్చేయండి
### విశాఖ తూర్పులో ఓటింగ్ కు రాని ఓటర్ల నుంచి సొమ్ము రికవరీ
### ఓటర్ లిస్టులు పట్టుకుని రంగంలోకి దిగిన వార్డు నేతలు
### డబ్బులు తిరిగివ్వాలని అడగడంతో ఓటర్లు అవాక్కు
### ఓటుకు నోటు ఇవ్వకపోతే దండెటత్తారు కదా.. అందుకే రికవరీ స్కెచ్

మల్లవరపు శ్రీనివాసరావు
సూర్య ఉత్తరాంధ్ర ప్రధాన ప్రతినిధి



గడచిన సార్వత్రిక ఎనికల్లో విశాఖలో అన్నీ సిత్రాలే చోటు చేసుకున్నాయి. మునుపెన్నడూ లేని విధంగా కోట్లాది రూపాయల ధన ప్రవాహం విశాఖను ముంచెత్తింది. చేతికి ఎముక లేని చందంగా అడిగి వారికీ, అడగని వారికీ మరీ అభ్యర్థులు పోటీ పడి మరీ డబ్బు పంపిణీ చేసి ఔరా అని పించారు. కొందరు అభ్యర్థుల ఇళ్ళ మీదకు ఓటర్లు దండెత్తి మా కెందుకు డబ్బు లివ్వరంటూ భీష్మించిన ఘటనలు కూడా చోటు చేసుకున్న విషయం విధితమే. ఇది నిజంగా కొత్త ఒరవడి అని చెప్పవచ్చు. ఇదే రీతిలో ఇప్పుడు తూర్పు నియోజకవర్గ అభ్యర్థులు పంచిన సొమ్మును రికవరీ చేసుకోవడానికి టీమ్‌లను రంగంలోకి దించి మరీ వసూలు మొదలు పెట్టారు. దీనికి సంబంధించి వివరాలు ఇలా వున్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల కంటే విశాఖ జిల్లా ఈ సార్వత్రిక ఎన్నికల్లో పోలింగ్ శాతాంలో వెనుకబడిందని చెప్పవచ్చు. కారణాలు ఏవైనా ఓటుకు నోటు విషయంలో ఓటర్లు అభ్యర్థులను, వారి ఉప నాయకులను పీడించి మరీ సొమ్ము తీసుకున్నారు. కానీ ఓటు హక్కు వినియోగించుకోవడంలో మాత్రం వెనుకడుగు వేశారు. దీన్ని గుర్తించిన 'తూర్పు' అభ్యర్థులు బూత్‌లలో ఏజెంట్లుగా వ్యవహరించిన వారి నుంచి లిస్టులు సేకరించి ఓటర్ల లిస్టులు ముందేసుకుని ఏఏ వార్డుల్లో ఏఏ పోలింగ్ బూత్‌లలో ఓటర్లు ఓటింగ్‌లో పాల్గొన్నారో లేదో గుర్తిస్తున్నారు. ఓటు హక్కు వినియోగించుకోని వారి వివరాలు సేకరించి ఆయా ప్రాంతాల్లోని వార్డు, ఏరియా నేతలను సమావేశ పరిచి ఆ ప్రాంతాల్లో ఎన్ని కుటుంబాలకు డబ్బులు పంచారో గుర్తిస్తున్నారు. సొమ్ము తీసుకున్న ఓటర్లు ఓటు హక్కును వినియోగించు కోవడానికి రాలేదు కాబట్టి ఇచ్చిన సొమ్ము రికవరీ మిగతా 2లో



## కన్యకా పరమేశ్వరి అమ్మవారి శోభాయాత్ర వాహనాన్ని
# లాంచనంగా ప్రారంభించిన స్వామి

**విజయనగరం టౌన్, మే 18, మేజర్‌న్యూస్:** భక్తుల పాలిటి కొంగు బంగారం, ఆర్యవైశ్యుల ఆరాధ్య దైవం శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతిని పురస్కరించుకుని పట్టణంలో శోభాయాత్ర కనుల పండుగగా నిర్వహించారు. శోభాయాత్ర వాహనాన్ని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి లాంచనంగా ప్రారంభించారు. అంతకుముందు కన్యకా పరమేశ్వరి అమ్మవారిని ఆయన దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. స్వర్ణశోభితమైన చీరలో అలంకృతమైన అమ్మవారు భక్తులకు దివ్య ఆశీస్సులను అందజేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి మాట్లాడుతూ కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆశీస్సులు ప్రతి ఒక్కరి పైన ఉండాలన్నారు. ప్రజలను చల్లగా కాపాడుతూ వారి ఆకాంక్షలను నెరవేరుస్తూ అమ్మవారు చల్లని తల్లిగా విరాజిల్లుతున్నారని అన్నారు. కన్యకాపరమేశ్వరి జయంతిని పురస్కరించుకుని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారన్నారు. కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతోత్సవాల ఘనంగా జరిగాయన్నారు.అదే విధంగా ఈరోజు ఉదయం సాలూరు చేరుకున్న డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి సతి సమేతంగా అమ్మవారిని దర్శించుకుని పూజలు చేశారు. స్థానిక ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు కేజీ బంగారంతో తయారుచేసిన చీరను డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి



ఆయన సతీమణి కోలగట్ల రమణి చేతుల మీదుగా అమ్మవారి కి సమర్పించారు. ఈ సందర్భంగా అధిక సంఖ్యలో భక్తులు హాజరయ్యారు. విజయనగరం కన్యకా పరమేశ్వరి దేవస్థానం చైర్మన్ నారాయణం శ్రీనివాసరావు, ప్రతినిధులు కుమ్మరిగుంటి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# భక్తుల సౌకర్యాలకే పెద్దపీట
### సింహాచల దేవస్థానం ధర్మకర్త అశోక్ గజపతిరాజు -సింహగిరికి తొలి ఏసీ విద్యుత్ బస్సు సదుపాయం

**సింహాచలం, మే 18, మేజర్‌న్యూస్:** భక్తులకు మెరుగైన సదుపాయాలు కల్పించడమే దేవస్థానం ప్రధాన లక్ష్యమని సింహాచల క్షేత్రం అనువంశిక ధర్మకర్త పూసపాటి అశోక గజపతిరాజు అన్నారు. భక్తుల సౌకర్యార్థం సింహగిరికి తొలిసారి ఏసీ విద్యుత్ బస్సును ఆయన శనివారం ప్రారంభించారు. శ్రీకృష్ణాపురం గోశాల నుంచి బస్సులో సింహగిరికి ప్రయాణం కూడా చేశారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ భక్తుల ద్వారా వచ్చిన ఆదాయాన్ని వారి సౌకర్యాల కోసమే ఖర్చుచేయాలన్నారు. చందనోత్సవాన్ని విజయవంతంగా నిర్వహించిన అధికారులు, సిబ్బందిని అభినందించారు. పెద్దల్ని గౌరవించడం మన ధర్మమని, అందుకోసం ఇతరుల్ని ఇబ్బంది పెట్టడం మంచిది కాదన్నారు. సోలార్ విద్యుత్ ద్వారా 2లక్షల యూనిట్లు మిగులుతున్నాయని, ఈ నేపథ్యంలో విద్యుత్ బస్సుల వినియోగం ఉపయోగకరంగా ఉంటుందన్నారు. బస్సు టికెట్లు కూడా పెంచాల్సిన అవసరం ఉండదని భావిస్తున్నట్టు చెప్పారు. నిర్వహణ ఖర్చులు వస్తేచాలని అన్నారు.

**బస్సు ఖరీదు రూ.1.65కోట్లు..**

కాగా ఈ బస్సును కోటీ అరవై ఐదు లక్షల రూపాయలతో దేవస్థానం కొనుగోలు చేసిందని అశోక్ తెలిపారు. 42 మంది కూర్చునేందుకు, 30 మంది నిలబడి ప్రయాణించే సదుపాయం ఉందన్నారు. ఒక్కసారి చార్జింగ్



చేస్తే నాలుగు గంటల పాటు సుమారు 200కి. మీ వరకు ఈ బస్సు నడుస్తుందన్నారు. సింహగిరికి టిక్కెట్ ధర రూ.15గా నిర్ణయించారన్నారు. రూ.18 లక్షల వ్యయంతో ప్రస్తుతానికి విద్యుత్ చార్జింగ్ కేంద్రాన్ని శ్రీకృష్ణాపురం గోశాలలో ఏర్పాటు చేసినట్టు అధికారులు వెల్లడించారు. భక్తులే భగవంతుడి ప్రతినిధులని, వారికి సౌకర్యాలు కల్పించేందుకే అధిక ప్రాధాన్యత నివ్వాలని ధర్మకర్త పదేపదే దిశానిర్దేశం చేస్తూ ఉంటారని, ఆయన ఆలోచనలకు అనుగుణంగానే ముందుకు వెళ్తున్నామని అప్పన్న ఆలయ ఈవో శ్రీనివాసమూర్తి చెప్పారు. త్వరలో మరో బస్సును కూడా కొనుగోలు చేస్తున్నామన్నారు.

### ఈనెల 23 వరకు ఏపి-తెలంగాణలో
# భారీ వర్షాలు



**విశాఖపట్నం, మే 17 మేజర్‌న్యూస్:** ఈ నెల 22 వ తేదీన నైరుతీ బంగాళాఖాతంపై అల్పపీడనం ఏర్పడే సూచనలు ఉన్నట్లు వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. ఇది బలపడి మే 24 నాటికి వాయుగుండంగా మారే అవకాశం ఉంది. కోస్తాంధ్ర, రాయలసీమ మీదుగా శ్రీలంక వరకూ ఉపరితల ద్రోణి ఆవరించి ఉంది. సముద్రమట్టానికి 3.1 కిలోమీటర్ల ఎత్తున ఇది కొనసాగుతోంది. ఈ కారణంగా ఈ నెల 23 వరకూ ఏపి, తెలంగాణలో మోస్తరు నుంచి భారీ వర్షాలు పడే అవకాశం ఉన్నట్లు అధికారులు వెల్లడించారు. కోస్తాంధ్ర, తెలంగాణ జిల్లాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపారు.

# కాంబోడియాలో డేటా ఎంట్రీ ఉద్యోగాలంటూ ఘరానా మోసం
- విశాఖలో ముగ్గురి అరెస్ట్
- కేసు వివరాలను మీడియాకు వెల్లడించిన విశాఖ సీపీ
- నిరుద్యోగుల నుంచి రూ.1.5 లక్షల వరకు వసూలు చేశారని వెల్లడి
- ఫెడెక్స్ స్కాంలోకి సామాన్యులను లాగడంపై శిక్షణ ఇస్తుంటారని వివరణ
- కాంబోడియా ఎంబసీకి సమాచారం అందించామన్న సీపీ రవిశంకర్

**విశాఖపట్నం, మే 17, మేజర్‌న్యూస్:** కాంబోడియాలో డేటా ఎంట్రీ ఆపరేటర్ ఉద్యోగాల పేరిట ఘరానా మోసానికి పాల్పడిన ఘటనపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. మానవ అక్రమ రవాణా అంశం ముడిపడి ఉన్న ఈ కేసులో విశాఖ పోలీసులు ఇప్పటివరకు ముగ్గురిని అరెస్ట్ చేశారు. ఈ కేసు వివరాలను విశాఖ పోలీస్ కమిషనర్ రవిశంకర్ మీడియాకు వెల్లడించారు. డేటా ఎంట్రీ ఉద్యోగాల పేరిట 150 మందిని కాంబోడియా తీసుకెళ్లి నిర్బంధించారని తెలిపారు. నిందితులంతా సైబర్ స్కాం ముఠాల సభ్యులని పేర్కొన్నారు. చైనాకు చెందిన మాఫియా కంపెనీల పనులను ఈ ముఠాలు చేస్తుంటాయని సీపీ వివరించారు. సామాన్యులను ఫెడెక్స్ స్కాంలోకి ఎలా లాగాలో శిక్షణ ఇవ్వడం వీరి పని అని వెల్లడించారు. విదేశాల్లో ఉద్యోగాల పేరిట నిరుద్యోగుల నుంచి రూ.1.5 లక్షల వరకు వసూలు చేస్తుంటారని, వసూలైన మొత్తంలో 80 శాతం కాంబోడియాలో ఉన్న ముఠాకు ఇస్తుంటారని వివరించారు. ఒత్తిళ్లకు, ప్రలోభాలకు లొంగి స్కాంలు చేసేవారికి 600 డాలర్ల జీతం ఇస్తుంటారని పేర్కొన్నారు. మాట వినకపోతే చిత్రహింసలకు గురిచేసి బానిసలుగా మార్చుతారని తెలిపారు. గత రెండేళ్లుగా ఈ ముఠా ఆగడాలు నడుస్తున్నాయని సీపీ రవిశంకర్ స్పష్టం చేశారు. ఈ కేసు గురించి ఇప్పటికే కాంబోడియా దౌత్య కార్యాలయానికి సమాచారం అందించామని చెప్పారు. కాంబోడియాలోని భారత ఎంబసీ సహకారం తీసుకుంటున్నామని



వెల్లడించారు. ఈ వ్యవహారంలో ఏజెంట్లుగా పనిచేసిన జ్ఞానేశ్వరరావు, కొండలరావు, రాజేశ్వరరావులను అరెస్ట్ చేసినట్టు తెలిపారు. ఈ ముఠా వెనుక ఇంకా ఎవరెవరు ఉన్నారో ఆరా తీస్తామని అన్నారు.

# చిరంజీవితో గంటా భేటీ
### తాజా రాజకీయ పరిణామాలపై చర్చ
### భీమిలి నుంచి భారీ మెజారిటీ సాధించాలని ఆకాంక్షించిన మెగాస్టార్



**విశాఖపట్నం, మే 18, మేజర్‌న్యూస్:** మాజీ మంత్రి, భీమిలి అసెంబ్లీ ఉమ్మడి అభ్యర్థి గంటా శ్రీనివాసరావు శనివారం మెగాస్టార్ చిరంజీవిని హైదరాబాద్ లోని ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. చిరంజీవి ఇటీవల పద్మవిభూషణ్ అవార్డు అందుకున్న సందర్భంగా అభినందనలు తెలియజేస్తూ శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా రాజకీయాలు, సినిమాలు తదితర అంశాల గురించి ఇద్దరు సుదీర్ఘంగా చర్చించుకున్నారు. తాజా రాజకీయ పరిస్థితులు, పోలింగ్ సరళి, జనసేనాని పవన్ కల్యాణ్ ప్రభావం వంటి రాష్ట్ర రాజకీయాలకు సంబంధించిన కీలక అంశాల గురించి చిరంజీవి ఆరా తీశారు. కొత్తగా నటిస్తున్న సినిమాల గురించి కూడా చిరంజీవి కొంతసేపు ముచ్చటించారు. భీమిలి నుంచి గంటా భారీ మెజారిటీతో గెలవాలని ఆయన ఆకాంక్షించారు. రాష్ట్రానికి అంతా మంచి జరిగి, రాబోయే కాలంలో ఆంధ్ర అభివృద్ధి పథంలో దూసుకెళ్లాలన్నారు.

## వేసవి విజ్ఞాన శిబిరం ఎంతో ఆహ్లాదకరం



తెర్లాం, మే 18, మేజర్‌న్యూస్: స్థానిక గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరం ఏర్పాటు చేయడం వలన పాఠకులకు ఎంతో ఆహ్లాద కరమైన కాలమని స్థానిక జెడ్ పి హై స్కూల్ ఉపాధ్యాయులు విస్సు పిలుపు నిచ్చారు. ముఖ్యంగా పిల్లలు గ్రంథాలయానికి వచ్చి పుస్తక పఠనం చేయాలని తద్వారా మానసిక వికాసం కలుగు తుంది నీ అన్నారు. అనంతరం పిల్లచే త పద్యాలు పాటలు పాడించి పోటీలు నిర్వహించారు. గ్రంథాలయ అధికారి సి హెచ్ కృష్ణ మూర్తి పిల్లలకు పనికి వచ్చే పుస్తకాలను అందించి పుస్తక పఠనం చేయించారు. కార్య క్రమంలో వారితో పాటు పిల్లలు పాఠకులు తదితరులు పాల్గొన్నారు.

## విశాఖ ఉత్తర నియోజకవర్గంలో ఎన్నికల ప్రశాంతంగా జరిగాయి



అక్కయ్యపాలెం, మే 18, మేజర్ న్యూస్: కుటుంబ కలహాలను పార్టీపై రుద్దుతు న్న ప్రతిపక్షాలకు ప్రజలు తగిన విధముగా బుద్ధి చెబుతారు– కేకే రాజు ఈనెల 13వ తేదీన జరిగిన ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగాయని . విశాఖ ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీ కేకే రాజు అన్నారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ ఎన్నికల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘట నలు జరగకుండా పోలీసులు మరియు అధికారులు తగు చర్యలు తీసుకోవడం వల్ల విశాఖ ఉత్తర నియోజకవర్గ పరిధిలో ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయని ఇలా ప్రశాంతంగా జరగడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదములు అని తెలిపారు. అయితే ఎన్నికల అనంతరం ఈ నియోజకవర్గం పరిధిలో కుటుంబ కలహాలతో జరిగిన ఒక గొడవను వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పై రుద్దేందుకు ప్రతిపక్షాలు ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. దీనిపై పోలీసు అధికారులు కూడా విచారణ జరిపి రాజకీయాలకు ఈ గొడవకు ఎటువంటి సంబంధం లేదని పోలీసు అధికారులు ప్రకటించారని అన్నారు. ప్రతిపక్ష నాయకులు ఈ గొడవను వైయస్సార్ కాంగ్రెస్ పార్టీపై రుద్ది పార్టీ ఇమేజ్ దెబ్బతీసేందుకు ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. ప్రజలు అన్ని గమనిస్తున్నారని దీనిపై త్వరలోనే వారికి తగిన రీతిలో ఫలితాలు వస్తాయని ఆయన అన్నారు.

## శ్రీ వెంకటేశ్వరునికి ప్రత్యేక పూజలు



విశాఖపట్నం, మే 18, మేజం౯న్యూస్: వన్ టౌన్ ఏరియా కంచర వీధిలోగల శ్రీ ఎంబరమన్నార్ దేవస్థా నంలో శ్రీ భూనీలాసమేత శ్రీ వెంకటే శ్వర స్వామి వారికి ఆలయ అర్చకులు శ్రీ వైఖానస ఆగమ సం ప్రదాయంలో ప్రత్యేక పూజలు నిర్వ హించారు. స్వా మి వారిని ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎం వి రాజశేఖర్ దర్శించుకున్నారు. ఆల య అర్చకులు ఆశీర్వచనం చేసి తీర్థప్ర సాదాలు అందజేశారు.

## శ్రీ వాసవి అమ్మవారి జయంతి



విశాఖపట్నం, మే 18, మేజర్‌న్యూస్: వన్ టౌన్ ఏరి యా శ్రీ కన్యకా పరమే శ్వరి అమ్మవారి దేవస్థానంలో శ్రీ వాసవి అమ్మవారి జ యం తిని ఆలయ కమిటీ సభ్యు లు ఘనంగా నిర్వహించా రు. ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త ఎం వి రాజశేఖర్ అమ్మవారి ని దర్శించుకున్నారు.

## అనంత పద్మనాభస్వామి చందనోత్సవానికి ఏర్పాట్లు పూర్తి

(మొదటి పేజీ తరువాయి)

పూలమాలలతో అలంకరించారు. భక్తులకు ఆదివారం ఉదయం నుండి స్వామి దర్శనంను భక్తులకు కల్పించనున్నారు. ఈ కార్యక్రమంను విజయవంతం చేయాలని ఉత్సవ కమిటీ సభ్యులు, ఆలయ ఈ.ఒ.నానాజీబాబు భక్తులను కోరారు.

# ఈసీ చర్యలు తీసుకోవాలి

### విజయనగరం మాజీ ఎమ్మెల్యే మీసాల గీత



విజయనగరం టౌన, మె 18, మెజర్‌న్యూస్: విజయనగరం పార్లమం ట్ నియోజకవర్గంలోని పోస్టల్ బ్యాలెట్లను భద్రపరిచిన స్ట్రాంగ్ రూ మును ఎన్నికల సంఘం నిబంధనలకు విరుద్ధంగా విజయనగరం వైకాపా ఎమ్మెల్యే కోలగట్ల వీరభద్ర స్వామి అల్లుడు కౌశిక్, విజయనగరం ఎంపీపీ మామిడి అప్పలనాయుడుల (అనధి కార వ్యక్తులు)సమక్షంలో తెరవడాన్ని తీవ్రంగా పరిగణించి ఎన్నికల సంఘం అధికారులు చర్యలు తీసుకోవాలని విజయనగరం మాజీ ఎమ్మెల్యే మీసాల గీత డిమాండ్ చేశారు. స్ట్రాంగ్ రూమును తెరవాలంటే ఎన్నిక ఆర్వో,ప్రధాన పార్టీలు, స్వతంత్ర అభ్యర్థులకు సమాచారం ఇచ్చి వారి సమక్షంలోనే తెరవాల్సి ఉండగా వైకాపా ఎమ్మెల్యే మనుషులు సెల్ ఫోన్ తో పాటుగా స్ట్రాంగ్ రూంలోకి వెళ్లి ఎంపీ పోస్టల్ బ్యాలెట్ లను తరలించడం పలు అనుమానాలకు తావిస్తోందన్నారు. వైకాపా నాయకులతో స్థానిక అధికారులు కుమ్మక్కై పోస్టల్ బ్యాలెట్ లను తారుమారు చేసే ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. ఎన్నికల సంఘం వెంటనే కల్పించుకొని చర్యలు తీసుకోవాలని మాజీ ఎమ్మెల్యే మీసాల గీత డిమాండ్ చేశారు... విజయనగరం మాజీ ఎమ్మెల్యే మీసాల గీత విజయనగరం పార్లమెంట్ నియోజకవర్గంలోని పోస్టల్ బ్యాలెట్లను భద్రపరిచిన స్ట్రాంగ్ రూమును ఎన్నికల సంఘం నిబంధనలకు విరుద్ధంగా విజయనగరం వైకాపా ఎమ్మెల్యే కోలగట్ల వీరభద్ర స్వామి అల్లుడు కౌశిక్, విజయనగరం ఎంపీపీ మామిడి అప్పలనాయుడుల (అనధికార వ్యక్తులు) సమక్షంలో తెరవడాన్ని తీవ్రంగా పరిగణించి ఎన్నికల సంఘం అధికారులు చర్యలు తీసుకోవాలని విజయనగరం మాజీ ఎమ్మెల్యే మీసాల గీత డిమాండ్ చేశారు. స్ట్రాంగ్ రూమును తెరవాలంటే ఎన్నిక ఆర్వో,ప్రధాన పార్టీలు, స్వతంత్ర అభ్యర్థులకు సమాచారం ఇచ్చి వారి సమక్షంలోనే తెరవాల్సి ఉండగా వైకాపా ఎమ్మెల్యే మనుషులు సెల్ ఫోన్ తో పాటుగా స్ట్రాంగ్ రూంలోకి వెళ్లి ఎంపీ పోస్టల్ బ్యాలెట్ లను తరలించడం పలు అనుమానాలకు తావిస్తోందన్నారు. వైకాపా నాయకులతో స్థానిక అధికారులు కుమ్మక్కై పోస్టల్ బ్యాలెట్ లను తారుమారు చేసే ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. ఎన్నికల సంఘం వెంటనే కల్పించుకొని చర్యలు తీసుకోవాలని మాజీ ఎమ్మెల్యే మీసాల గీత డిమాండ్ చేశారు.

# గెలిచిన వెంటనే ప్రచార హామీలన్నీ తీరుస్తా

### పెందుర్తి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి పంచకర్ల రమేష్ బాబు



పరవాడ, మే 18, మేజర్‌న్యూస్: ఎలక్షన్ ప్రచార సమయంలో ఏదైతే హామీలు ఇవ్వడం జరిగిందో ఆ హామీలన్నీ చిత్తశుద్ధితో నెరవేరుస్తానని పెందుర్తి కూటమి ఉమ్మడి అభ్యర్థి పంచకర్ల రమేష్ బాబు అన్నారు. శనివారం స్థానిక మరిడిమాంబ కళ్యాణ మండపంలో జనసేన టిడిపి బిజెపి నాయకులు కార్యకర్తలు సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి రమేష్ బాబు మాట్లాడుతూ మే 13న జరిగిన ఎన్నికలలో పరవాడ మండలంలో నాయకులు కార్యకర్తలు చాలా బ్రహ్మాండంగా కష్టపడ్డారని మీ కష్టం నేను జీవితాంతం గుర్తుంచుకుంటానని అన్నారు. జూన్ 4వ తారీఖున వెలువడే ఎన్నికల ఫలితాలలో మనం అఖండ మెజారిటీతో గెలుస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎంపీపీ పైల జగన్నాధ రావు, మాసవరపు అప్పలనాయుడు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పైల సన్యాసిరావు మాస్టారు,

తెలుగుదేశం పార్టీ నాయకులు అనకాపల్లి మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ కన్నూరు వెంకటరమణ, పెందుర్తి నియోజకవర్గం టిడిపి నాయకులు గండి వంశీ, అనకాపల్లి పార్లమెంట్ జనసేన పార్టీ నాయకులు రావాడ సర్పంచ్ మోటూరు సన్యాసినాయుడు, పరవాడ మండలం జనసేన పార్టీ అధ్యక్షులు ఈ బోనంగి సర్పంచ్ బొద్దపు శ్రీనివాస్ , జనసేన పార్టీ విశాఖ జిల్లా నాయకులు బుగిడి రామ గోవిందరావు, టిడిపి మండల పార్టీ అధ్యక్షులు వియ్యపు చిన్న ,పాల అచ్చం నాయుడు, దుల్ల రామనాయుడు కూంద్రపు శ్రీరామ్మూర్తి, బంగారు రాజు, పిల్లా శివకృష్ణ, మచ్చ శివ , పైల రామచంద్రరావు, చుక్క నాగు మరియు మాజీ సర్పంచులు బిజెపి నాయకులు జనసేన నాయకులు తెలుగుదేశం నాయకులు అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎం ఈ ఎస్ సివిలియన్ ఇంజనీర్ల సమస్యలు పరిష్కరించాలి



విశాఖపట్నం, మె 18, మెజర్‌న్యూస్: ఎం ఈ ఎస్ లో పనిచేస్తున్న సివిలియన్ ఇంజనీర్ల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చొరవ చూపి తమకు రావాల్సిన బెనిఫిట్స్ ను ఎటువంటి వివక్ష లేకుండా అమలు చేయాలని సంఘం విజ్ఞప్తి చేసింది. మధ్యాహ్నం ఒంటిగంటకు ఆల్ ఇండియా ఎం ఇ ఎస్ సివిలియన్ ఇంజనీర్స్ అసోసియేషన్ ఈ మేరకు విశాఖ ఎం ఇ ఎస్ హెడ్ క్వార్టర్స్ కార్య వర్గ సమావేశం స్థానిక పౌర గ్రంథాలయంలో శనివారం నిర్వహించారు. సంస్థ అధ్యక్షులు కే రాధాకృష్ణ, కార్యదర్శి సంజీవ్ సుమన్ ప్రారంభోపన్యాసం చేశారు. ఈ సందర్భంగా అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ ప్రభుత్వం ఇటీవల తమకు ఏఈ నుంచి ఈ ఈ ఇంజనీర్ క్యాడర్ వరకు ప్రమోషన్ ఇచ్చేందుకు అనుమతిస్తూ ఉత్తర్వులు జారీ చేయడం అభినందనీయమన్నారు. తమ ప్రాంతంలో దాదాపు 124 మంది ఈ ప్రమోషన్ పొందారని తెలిపారు. సర్వేయర్లకు ఇంజనీరింగ్‌తో అనుసంధానం చేస్తూ వారికి ప్రమోషన్ కల్పించాల ని కోరుతున్నట్టు తెలిపారు. గ్రేడ్ పే విధానంలో అతి తక్కువ బెనిఫిట్స్ పొందుతు న్న తమకు గ్రేడ్ ప మొత్తాన్ని పెంచాల్సిన అవసరం ఉందన్నారు. సివిలియన్లకు టైప్ త్రి, టైప్ ఫోర్ క్వార్టర్లను నిర్మించాలని, ఏఈలకు సి ఈ కార్యాలయంలో మెస్ ఏర్పాటు చేయాలని, వివిధ ప్రాంతాల నుంచి బదిలీపై వచ్చిన ఇంజనీర్లకు తాత్కాలిక వసతి కల్పించే స్థితిలో భవనాలు నిర్మించాలని వంటి అనేక డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని కేంద్ర రక్షణ శాఖ మంత్రి దృష్టికి తీసుకు వెళ్లినట్టు తెలిపారు. త్వరలోనే తమ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం తగు నిర్ణయంతో ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు ఎస్కే చతుర్వేది, నితీష్ కుమార్ సింగ్, ఫైనాన్ సెక్రటరీ చంద్రశేఖర్, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎన్వీపీ గణేష్ జాయింట్ సెక్రటరీ లవకుశ జైస్వాల్ ,సూరబ్ గుప్తా తదితరులు పాల్గొని ప్రమోషన్ విషయంలో ప్రభుత్వం తమకు సహకరించడానికి అభినందించారు. కేవలం అధిక పని, నల్ల బ్యాడ్జీల ద్వారా తమ నిరసనను వ్యక్తం చేయడం, కేంద్ర ప్రభుత్వం దృష్టికి తమ సమస్యను తీసుకువెళ్లడంలో ప్రధాన భూమిక పోషించిన కేంద్ర కార్యవర్గానికి ఈ సందర్భంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# నయా ట్రెండ్ గురూ..

(మొదటి పేజీ తరువాయి)

చేయాల్సిందిగా ఏరియా, వార్డు స్థాయి నాయకులను అభ్యర్థులు ఆదేశించారు. దీంతో తూర్పు నియోజక వర్గంలో అధికార, ప్రతిపక్ష పార్టీ వారు ఇంటింటికి వెళ్ళి ఓటు హక్కును వినియోగించుకోలేదు కాబట్టి ఇచ్చిన సొమ్ము వెనక్కు ఇచ్చేయాలంటూ డిమాండ్ చేస్తున్నారు. దీంతో ఓటర్లు ఖంగుతింటూ ఏం చేయాలో దిక్కుతోచని స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు. తాము తీసుకున్న వేలాది రూపాయల సొమ్ము వెనక్కు ఇవ్వాలా లేదా అన్న మీమాంసలో పడ్డారు. నగరంలోని మద్దిలపాలెం, నక్కవానిపాలెం, ఇసుకతోట, పెదవాల్తేరు, చైతన్యనగర్, కెఆర్ఎం కాలనీ, చినవాల్తేరు, రెల్లివీధి, తమిళ్ స్ట్రీట్, ఆరిలోవ తదితర ప్రధాన ప్రాంతాల్లో గురువారం రాత్రి నుంచి అధికార పార్టీ అభ్యర్థి ఎంవివి సత్యనారాయణకు చెందిన మద్దతు దారులు ముందుగా విధానాన్ని అనుసరించారు. దీన్ని గుర్తించిన ప్రతిపక్ష పార్టీ అభ్యర్థి కూడా ఇదేదో బాగుందంటూ తమ వారిని కూడా రంగంలోకి దించారని తెలిసింది. అయితే ఈ ఓటు వేసేందుకు డబ్బులు నాయకులు ఇవ్వడం, ఓటర్లు తీసుకోవడం పాత కథే. అయితే విశాఖ తూర్పులో ఓటు వేస్తామని డబ్బు తీసుకొని వేయకుండా సొమ్ము నొక్కేసిన వారిపై రాజకీయ పార్టీలు గురి పెట్టడం వెనుక బలమైన కారణాలు ఉన్నాయని తెలుస్తోంది. ఈ ఎన్నికల్లో తూర్పు నియోజకవర్గంలో కొన్ని వార్డుల్లో కొందరు ఓటర్లు ఓటు వేసేందుకు అందరికీ డబ్బులు ఇచ్చి తమకు ఎందుకు ఇవ్వరని అభ్యర్థుల మీదకు దండెత్తారు. విశాఖ ఎంపీ అభ్యర్థి ఎంవీవీ సత్యనారాయణ ఇంటిపైకి కొందరు ఓటర్లు దండెత్తి తమకెందుకు డబ్బులు ఇవ్వలేదని నిలదీసిన సంగతి తెలిసిందే. అయితే ఇప్పుడు ఆ అంశాన్ని రాజకీయ పార్టీలు సీరియస్ గా తీసుకున్నాయి. ఓటు వేసేందుకు డబ్బులు డిమాండ్ చేసి మరీ తీసుకుని కూడా ఓటు వేయని వారి నుంచి ఆ డబ్బు తిరిగి రికవరీ చేస్తే కౌంటర్ సరిపోతోందనే ఆలోచన చేసారట. ఓటర్లు తమ హక్కులా ఓటుకు నోట్లు ఎలా డబ్బులు వసూలు చేసుకున్నారో, డబ్బు తీసుకుని ఓటు వేయని వారి నుంచి తిరిగి రికవరీ చేసుకోవడం కూడా తమ హక్కు అనేలా పార్టీల నేతలు భావిస్తున్నారు. అందుకే వార్డుల వారీ లిస్టు పట్టు కుని ఓటు వేయని వారిని గుర్తించి, వారి ఇంటికి వెళ్లి ఇచ్చిన డబ్బు తిరిగి ఇచ్చేయాలని డిమాండ్ చేస్తుండటంతో ఓటర్లు అవాక్కవుతున్నారట. ఓటుకు డబ్బు ఇచ్చిన తర్వాత పనైపోయిందని నేతలు భావించి ఊరుకుంటారు.. కానీ ఇలా ఎన్నికలు ముగిసిన తర్వాత ఓటేయలేదని డబ్బులు వెనక్కి ఇచ్చేయాలని డిమాండ్ చేస్తారనుకోలేదట. దీంతో ఓటుకు నోటు తీసుకున్న ఓటర్ డబ్బులు వెనక్కి ఇవ్వలేక, అలాగని అడుగుతుంటే ఉండలేక సతమతమవుతున్నారట. విశాఖలో సాగుతున్న ఓ వింత సంప్రదాయం ఏస్థాయికి పోతుందోనని మిగిలిన నియోజకవర్గాల ఓటర్లు, నేతలు ఆసక్తిగా చూస్తున్నారు.

## ఈనెల 24 నుండి పది సప్లమెంటరీ

### హాజరుకానున్న 659 మంది విద్యార్థులు

### ఇన్చార్జి డీఆర్ఓ జి. కేశవరావు నాయుడు



పార్వతీపురంమే 18, మేజర్ న్యూస్.. ఈనెల 24వ తారీఖు నుండి జూన్ మూడవ తేదీ వరకు పదో తరగతి సప్లమెంటరీ పరీక్షలు నిర్వహించినట్లు ఇన్చార్జి డిఆర్ఓ జి కేశవరావు నాయుడు స్పష్టం చేశారు. శనివారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఆ మేరకు సంబంధిత అధికారులతో పరీక్షల నిర్వహణ ఏర్పాట్లపై సమీక్షించారు. పరీక్షలు నిమిత్తం పార్వతీపురం నందు డివిఎంఎం హై స్కూల్, పాలకొండ నందు ప్రభుత్వ ఉన్నత పాఠశాల, సాలూరు నందు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పరీక్షలు నిర్వహించినట్లు 659 మంది విద్యార్థులు హాజరుకానున్నట్లు తెలిపారు. పరీక్ష ఉదయం 9.30 నిమిషముల నుండి 12.45 వరకు జరగనున్నట్లు అందుకు సంబంధిత ఆర్టీసీ బస్సులు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని పరీక్ష పేపర్లు సంబంధిత పరీక్షా కేంద్రాలకు పంపే విధంగా పోస్టల్ శాఖ ఏర్పాట్లు పూర్తి చేయాలని, కేంద్రాలలో త్రాగునీరు వైద్య సదుపాయాలతో పాటు నిరంతర విద్యుత్ సరఫరా ఉండే విధంగా చర్యలు చేపట్టాలని సూచించారు. కేంద్ర పరిసరాలలో144 సెక్షన్ అమల్లో ఉన్నందున ఎక్కువ మంది గుమ్మ కూడదని దగ్గరలో ఎటువంటి జిరాక్స్ సెంటర్లు ఉండరాదని తెలిపారు. అలాగే పరీక్ష హాల్లోకి సెల్ఫోన్లలో వినియోగం తగదన్నారు. పరీక్షల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని ఎక్కడా ఎటువంటి లోటుపాట్లు తలత్తకూడదని అధికారులను సూచించారు. ప్రశాంత పక్క నిర్వహణకు ఫ్లైన్స్ వేర్ ను అందుబాటులో ఉంచడంతోపాటు సిట్టింగ్ స్క్వాడ్ ఉంటారని తెలిపారు. ఆయనతోపాటు పరీక్షల నిర్వహణ సహాయ కమిషనర్ సుధాకర్ డిఎంహెచ్ఓ ఎం వినోద్ ఎస్సై సంతోష్ కుమార్ తదితరులు ఉన్నారు.

## అట్టహాసంగా ఎంపిఎల్ -2 ప్రారంభం




పిఎం పాలెం: యువత చెడు మార్గంలో వెళ్లకుండా సామాజిక స్పృహ, స్నేహభావాన్ని పెంపొందించుకునేందుకు క్రీడలు దోహదపడతాయనిని ఎబి.గ్రూప్ చైర్మన్ డాక్టర్ ఎంఎస్ స్వరూప్, వేదాంత హాస్పిటల్స్ చైర్మన్ డాక్టర్ శివ అన్నారు. శుక్రవారం పిఎం పాలెం క్రికెట్ స్టేడియం ఎంపిఎల్ సీజన్–2 క్రికెట్ పోటీలను మ్యాచ్ అంపైర్స్, పర్యవేక్షణ, ఎంపిఎల్.అధ్యక్షులు వాండ్రాసి రవి, ఆదిత్యవర్మ, నక్కా శ్రీధర్, సేకరి శ్రీనివాస్, పోతిన అప్పలరాజు, నాగోతి సత్యనారాయణ, గరే గురునాథ్, కోర్రాయి సురేష్‌లతో కలిసి సంయుక్తంగా ప్రారంభించారు. మధురవాడ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో, మధురవాడ యువత, బైపిల్లి ప్రసాద్ పర్యవేక్షణలో వారం రోజులపాటు నిర్వహించే ఎబి గ్రూప్ ఎంపిఎల్. సీజన్–2 పోటీల్లో 5,6,7,8 వార్డుల నుండి సుమారు 8క్రికెట్ జట్లు తలపడనున్నాయి. టోర్నీకిసంబంధించి ట్రోఫీని, క్రీడాకారుల జెర్సీలను ఆవిష్కరించారు. ఈ పోటీల్లో మధురవాడ రాక్ స్టార్స్, కొమ్మాది లయన్స్, బొట్టవానిపాలెం బుల్స్, చంద్రంపాలెం టైగర్స్, బక్కన్నపాలెం రాయల్ స్ట్రైకర్స్, పిఎం.పాలెం సూపర్ కింగ్స్, పరదేశిపాలెం క్రికెట్ ఆర్మీ, ఎండాడ హెచ్‌సిఎ.–11 జట్లు తలపడనున్నాయని నిర్వాహకులు వెల్లడించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు డాక్టర్ ఎంఎస్ స్వరూప్, డాక్టర్ శివ మాట్లాడుతూ రాష్ట్ర, జాతీయ స్థాయి క్రీడల్లో రాణిస్తే మంచిపేరుతోపాటు బంగారు భవిష్యత్ ఉంటుందని,యువత క్రీడాస్ఫూరితో మెలగాలని పిలుపునిచ్చారు. ఎంపిఎల్ సీజన్ –2నిర్వాహకులను అభినందించారు కార్యక్రమంలో జగ్గుపిల్లి నరేష్, మామిడి దుర్గారావు పసుపులేటి రామచలం, క్రీడాకారులు పాల్గొన్నారు

## బిల్లులు లేవు తోటపల్లి కాల్వల లైనింగ్ పనులు మొదలు కావు...

వంగర మే 18 మేజర్ న్యూస్ ఏడాది కాలంగా కాంట్రాక్టర్ కు బిల్లులు చెల్లించక పోవటం తో తోటపల్లి కుడి ప్రధాన కాల్వ పనులు అర్ధంతరంగా నిలిచిపోయాయి. గత ఏడాదిగా బిల్లులు చెల్లించ నందున ఎక్కడి పనులు అక్కడే నిలచి పోయాయి. ఈ మేరకు సంబంధిత అధికారులకు కాంట్రాక్టర్ నేరుగా తెలియ జేశినట్లు తెలిసింది. దీంతో కుడు ప్రధాన కాల్వలైనింగ్ పనులు పూర్తిగా నిలిచిపోయాయి. పనులు చేసిన కాంట్రాక్టర్ కుసుమారుగా తోట పల్లి కుడి, ఎడమకాల్వల లైనింగ్,బ్రిడ్జిలు తదితర పూర్తిచేసినపనులకు సుమారుగా సంవత్సర కాలంగా బిల్లులు చెల్లించక పోవటం వల్ల గతజూలై నెలలోనే కాంట్రాక్టర్ పనులను నిలుపుచేశారు. పనులు ముందుకుసాగక పోవటంతోముఖ్యంగా కుడి, ఎడమ ప్రధాన కాల్వల లైనింగ్ పనులు సగం వరకూ చేసి అర్థంత రంగా నిలిచిపోయాయి. 2018–19 సంవత్సరం లో నాటి ప్రభుత్వ హయాంలో రూ. 193 కోట్లఅంచనా వ్యయంతో పనులు మొదలయ్యాయి. ఇందులో తోటపల్లి కుడి ప్రధాన కాల్వ పనులు కోసం రూ. 30,60,54,177 కోట్ల (ముప్పై కోట్ల అరవై లక్షల యాభై నాలుగు వేల నూట డెబ్బై ఏడు రూపాయలు) తో పనులు ప్రారంబించారు. ఇందులో కిడిప్రదాన కాల్వ మట్టి పనికి రూ.4,37,56,521 యలు, కుడిప్రధానకాల్వ లైనింగ్ పనులకు పూర్తికి రూ.10,57,19,173యలు కేటాయించారు. అంతే కాకుండా కుడి ప్రదాన కాల్వ నందలు కట్టడాలకు రూ. 10,58,74,988 యలు, వంగర, గరుగుబిల్లిమండలాల్లో గల బ్రాంచ్ కాల్వల ఎర్త్‌వర్క్ కోసం రూ.1,00,72,772యలు,బ్రాంచ్ కాల్వల సిసీ కాంక్రీటు లైనింగ్ పనుల కోసం రూ. 4,06,30,723 యలు అంచనాలుతో అప్పట్లో పనులుమొదలు పెట్టారు. ఇందులో ఒక్క కుడి ప్రధాన కాల్వ లైనింగ్ పనులు ఇప్పటివరకూ 9.37 కిలోమీటర్ల లైనింగ్‌పనులు పూర్తికాగ,ఇంకనూ 8.3 కిలో మీటర్ల మట్టి పని, లైనింగ్ పనులు పూర్తి చేయవలసి ఉంటుంది. ఇవి పూర్తి చేసిన అనంతరం బ్రాంచ్ కాల్వలు పనులు మొదలు పెట్టవలసిఉంటుంది. కుడి ప్రధాన కాల్వ వల్లమన్యం పార్వతీ పురం జిల్లా గరుగుబిల్లి, వంగర మండలాల్లో గల సుమారుగా (9) తొమ్మిది వేల పై చిలుక ఎకరాలకుసాగు నీరు అందుతుంది. తోటపల్లిఎడమ ప్రధాన కాల్వ లైనింగ్,బ్రిడ్జిమట్టి పనులు తదితర పనులకురూ.162.40 కోట్లతో పనులు మొద లు పెట్టారు. ఇంతవరకూ. ఎడమ ప్రధాన కాల్వ లైనింగ్ పనులు ఇంతవరకూ 17.53కిలో మీటర్ల లో లైనింగ్,తదితర పనులు పూర్తికాగా,ఇంకనూ 20 కిలో మీటర్ల లో ఎడమ ప్రధాన కాల్వ లైనింగ్,తదితర పనులు చేపట్టవలసి ఉంది. అంతే కాకుండా బ్రాంచ్ కాల్వల పనులు మొదలు కావలసి ఉంది. తోటపల్లి కుడి, ఎడమ కాంక్రీటు లైనింగ్ పనులు మొదలై నేటికి ఐదేళ్లు కావస్తున్నా ఇంతవరకూ పనులు పూర్తి కాలేదు. చేసిన పనులకు సకాలంలోకాంట్రాక్టర్ కు బిల్లులు చెల్లించక క పోవటం వల్లనే తోటపల్లి కుడి, ఎడమ కాల్వల లైనింగ్ పనులు నత్తనడకన సాగుతున్నాయనిచెప్పక తప్పదు. గత ఏడాది కాలంగా చేసినటువంటి పనులకు సుమారుగా రూ. 18 కోట్ల వరకూ బిల్లులు చెల్లించ నందువల్లనే ఏడాది కాలంగాతోటపల్లి పనులుముందుకు సాగ లేదన్న విమర్శలువినిపిస్తున్నాయి. కాంట్రాక్టర్ కు బిల్లులు చెల్లించే దెప్పుడో,పనులు మొదలయ్యే డిదెప్పుడో వేచిచూడల్సిందే. వైసీపీ 175 సీట్లకు దగ్గరగా గెలవబోతోందని బొత్స ధీమా వ్యక్తం చేశారు. జూన్ 9న విశాఖలో ముఖ్యమంత్రిగా జగన్ ప్రమాణస్వీకార కార్యక్రమం ఉంటుందని తెలిపారు. విశాఖ కేంద్రంగా జగన్ పాలన ప్రారంభమవుతుందని చెప్పారు. విశాఖలో ప్రశాంతతను కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉందని అన్నారు. కేంద్రంలో సుస్థిర ప్రభుత్వం రావాలని తాను కోరుకుంటున్నానని చెప్పారు. రాష్ట్ర ప్రయోజనాల రీత్యా తమ పార్టీ సీట్లు అవసరం ఉండేలా కేంద్రంలో ప్రభుత్వం ఏర్పడాలని ఆశిస్తున్నానని తెలిపారు.

# ఘనంగా శ్రీ కన్యకా పరమేశ్వరి జన్మదినం మహోత్సవాలు.

లక్ష మల్లెపూలతో అర్చన.



అనకాపల్లి, మే 18, మేజర్ న్యూస్: వైశాఖ మాస శుద్ధ దశమి శనివారం ఆలయంలో శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి జన్మదినం మహోత్సవాలు శ్రీ కన్యకా పరమేశ్వరి దేవస్థానం సంఘంలో ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజామున అమ్మవారి పల్లకి ఊరేగింపు, శ్రీ అమ్మవారి నామ భజన, సంకీర్తనలతో, మేళ తాళాములతో వైభవంగా తిరువీధి మహోత్సవం నిర్వహించారు. నిత్య ప్రార్ధనలు, గోపూజ, శ్రీ నగరేశ్వర స్వామి, శ్రీ జనార్ధన్ స్వామి వారికి అభిషేకాలు అర్చనలు నిర్వహించారు. ఆలయ ముఖ మండపంలో శ్రీ అమ్మవారి ఉత్సవమూర్తికి భక్తులచే ధాన్యాభిషేకం, శ్రీ అమ్మవారికి లక్ష మల్లెపూలతో అర్చన, సామూహిక లలిత సహస్ర నామ స్తోత్ర పారాయణం, పేద మహిళలకు చీరల పంపిణీ, అన్నదానం, అమ్మవారికి 102 రకాల స్వీట్లు తో నివేదన, శ్రీ అమ్మవారికి ఊంజల్ సేవ, అమ్మవారి జీవిత చరిత్ర కోలాట నృత్యా నాటక రూప ప్రదర్శన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు బిళ్ళపాటి కృష్ణకుమార్, కార్యదర్శి, కొరుపోలు జగదీశ్వరరావు, కోశాధికారి శ్రీధరాల సోమరాజు, ఉత్సవ కమిటీ చైర్మన్ వుప్పల శ్రీనివాసరావు, భక్తులు తదితరులు పాల్గొన్నారు



నర్సీపట్నం శాఖ గ్రంథాలయంలో

## వేసవి శిక్షణ తరగతులు



నర్సీపట్నం అర్బన్ మే 18: మేజర్ న్యూస్: పై అధికారుల ఆదేశాల మేరకు గ్రంథాలయ శాఖ చేపడుతున్న వేసవి శిక్షణా తరగతులను నిర్వహిస్తున్నామని గ్రంథాల అధికారి దమయంతి తెలిపారు. శాఖా గ్రంథాలయం, నర్సీపట్నం నందు గ్రంథాలయధికారిణి పి. దమయంతి ఆధ్వర్యంలో సమ్మర్ ప్రతిరోజు క్యాంపు నిర్వహిస్తున్నామని తెలిపారు . వేసవి శిక్షణ తరగతులకు పలువురు ప్రముఖులు హాజరై విద్యార్థిని విద్యార్థులకు శిక్షణ ఇస్తున్నారు. విశ్రాంత వ్యాయామ ఉపాధ్యాయుడు పి. ప్రభాకర్ వ్యాయామం చేసేటప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలు వివరించి. ఆసనాలు ఏవిధంగా చేయాలో చేసి చూపించారు. పిల్లలచేత చేయించారు. పిల్లలను జీకే లో ఉన్న ప్రతిభను నారాయణమూర్తి తెలుసుకున్నారు , ఉద్యోగాలు పొందాలంటే జీకే కచ్చితంగా నేర్చుకోవాలి అన్నారు. సిహెచ్ భవాని ఇండియన్ పాలిటిక్స్ వివరించారు. రావు పేపర్ రీడింగ్ వలన ప్రయాజనాలు చెప్పి, స్పోకెన్ ఇంగ్లీష్ ఉపయోగాలు చెప్పి పిల్లలచేత మాట్లాడించారు. విశ్రాంతి గ్రంథాల అధికారి త్రిమూర్తులురెడ్డి (జానవిజ్ఞాన వేదిక, రాష్ట్ర ఉపాధ్యక్షులు)సైన్స్ మన జీవితంలో ఏవిధంగా ఉపయోగపడుతుందో తెలిపారు. విద్యార్థిని విద్యార్థులు శిక్షణ శిబిరంలో పాల్గొన్నారు..

## ఘనంగా వాసవి మాత జయంతి వేడుకలు



పాయకరావుపేట మే 18 మేజర్ న్యూస్.వాసవి మాత జయంతి సందర్భంగా పాయకరావుపేట వాసవి క్లబ్ మరియు వనితా క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక చిత్రమందిర్ సెంటర్లో వాసవి మాతకు కుంకుమ పూజ నిర్వహించి సుమారు 2000 మందికి భారీ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు రాయపూడి జయప్రకాష్,ఏల్చూరి విజయ, కార్యదర్శులు వి.సత్యనారాయణ,ఏ.పావని, కోశాధికారులు కే.నాని,ఏ.సుబ్బలక్ష్మి మరియు క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

శ్రీ వాసవి కన్యక పరమేశ్వరికి

## రజత మకరతోరణం సమర్పణ



భీమునిపట్నం, మే 18, మేజర్ న్యూస్ : స్థానిక శ్రీ వాసవి కన్యక పరమేశ్వరి జయంతి సందర్భంగా ఉత్సవ విగ్రహానికి భీమునిపట్నం వాస్తవ్యులు మమ్మిడిశెట్టి సత్యానంద రావు, రమ దేవి దంపతులు రు.50,000/- లు విలువ గల రజత మకర తోరణం సమర్పించిరి.

అవంతి ఇంజనీరింగ్ కళాశాలలో ప్రారంభమైన

## ఏపీ ఈఏపీ సెట్ పరీక్షలు

తగరపువలస, మే 18, మేజర్ న్యూస్ : అవంతి కళాశాలలో ఇంజనీరింగ్ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించే ఏపీ ఈఏపీ సెట్ ఆన్ లైన్ పరీక్షలు శనివారం ప్రారంభమయ్యాయి. ఈ పరీక్షలను తేదీ: 18.05.2024 నుండి 23.05.2024 వరకూ ఆరు రోజులు పాటు ఈ పరీక్షలను ఉదయం 9 గంటల నుండి 12 గంటల వరకూ అలాగే మధ్యాహ్నం 2:30 గంటల నుండి 5:30 గంటల వరకూ నిర్వహిస్తామని, పరీక్షకు గంటన్నర ముందే విద్యార్థులను పరీక్షా కేంద్రము లోపలికి పంపించడం జరుగుతుంది. నిమిషము ఆలస్యమైనా అనుమతించడము లేదు. ఈ పరీక్షకు హాజరగు అభ్యర్థులు తమతో పాటు హాల్ టిక్కెట్, ఫోటో గుర్తింపు కార్డు తీసుకొని రావాలన్నారు. అలాగే ఎలక్ట్రానిక్ వస్తువులు అయినా సెల్ ఫోన్, స్మార్ట్ వాచీలను మరే ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలను పరీక్షా కేంద్రానికి తీసుకు రాకూడదని, విద్యార్థులకు అన్నిరకాల సౌకర్యాలను పరీక్షా కేంద్రములో ఏర్పాటు చేయడం జరిగిందని అవంతి కళాశాల డైరెక్టర్ డా. ఏ. చంద్ర శేఖర్, ప్రిన్సిపాల్ డా. బి.మురళికృష్ణ తెలిపారు. మొదటి రోజు పరీక్షలకు 175 మంది విద్యార్థిని, విద్యార్థులు హాజరైనారని పేర్కొన్నారు.

## గంథాలయంలో వేసవి శిక్షణ శిబిరం



పాయకరావుపేట మే 18 మేజర్ న్యూస్.పాయకరావుపేట శాఖ గ్రంథాలయంలో గ్రంథాలయ ఇన్చార్జ్ అధికారి వామల లక్ష్మణరావు ఆధ్వర్యంలో విద్యార్థులకు వేసవి శిక్షణ శిబిరం ప్రారంభించారు. ఈ సందర్భంగా శనివారం విద్యార్థిని విద్యార్థులకు డ్రాయింగ్, స్పోకెన్ ఇంగ్లీష్, పెయింటింగ్, పేపర్ క్రాఫ్ట్, మ్యాజిక్, డాన్స్ వంటి కార్యక్రమాల్లో శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా గ్రంథాలయ అధికారి వామల లక్ష్మణరావు మాట్లాడుతూ వేసవి శిక్షణ శిబిరాన్ని విద్యార్థుల సద్వినియోగం చేసుకోవాలని, తల్లిదండ్రులు పిల్లలను ప్రోత్సహించి శిక్షణ శిబిరానికి పంపాలని విజ్ఞప్తి చేశారు.

## పదవీ విరమణ చేసిన హోంగార్డుకు ఆర్థిక సహాయం అందించిన జిల్లా ఎస్పీ కె.వి.మురళీకృష్ణ ఐపీఎస్.

పాడేరు మే 18,మేజర్ న్యూస్:పాడేరు పోలీస్ స్టేషన్ నందు హోంగార్డు గా విధులు నిర్వహిస్తూ పదవీ విరమణ చేసిన ఎం.రామలింగం హోంగార్డు కు ఉమ్మడి విశాఖపట్నం జిల్లాలో విధులు నిర్వహిస్తున్న హోంగార్డులు ఒక రోజు డ్యూటీ అలవెన్స్ రూ.3,86,240/- చెక్ ను తన కార్యాలయంలో జిల్లా ఎస్పీ కె.వి.మురళీకృష్ణ ఐపీఎస్., ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా అనకాపల్లి జిల్లా ఎస్పీ కె వి మురళీ కృష్ణ మాట్లాడుతూ.. ఏఎస్ఆర్ జిల్లా, పాడేరు పోలీస్ స్టేషన్ హోంగార్డు గా ప్రశంసాపూర్వకమైన విధులు నిర్వహిస్తూ, పోలీసు శాఖకు మెరుగైన సేవలు అందించాడని ఈ సందర్భంగా హోంగార్డు ఎం.రామలింగం ను అభినందించారు.ఉమ్మడి విశాఖపట్నం జిల్లాలో పనిచేస్తున్న హోంగార్డు ఎవరైనా విధి నిర్వహణలో మరణించిన లేదా పదవీ విరమణ పొందిన వారికి ఆర్థికంగా ఆదుకునేందుకు అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు జిల్లా లలో పనిచేస్తున్న హోంగార్డులు అందరూ స్వచ్ఛందంగా వారికి వచ్చే ఒక రోజు డ్యూటీ అలవెన్స్ ను ఆర్థిక సహాయంగా అందచేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ (పరిపాలన) శ్రీ బి.విజయ భాస్కర్, ఏ.ఓ శ్రీమతి బి.శారద, కార్యాలయ సిబ్బంది వరలక్ష్మి, రాజేష్తదిరులు పాల్గొన్నారు.



## ఎల్ వి ప్రసాద్ ఆసుపత్రిలో వైట్థాన్ వాక్ టి-షర్టు ఆవిష్కరణ



ఆరిలోవ , మే 18 (మేజర్ న్యూస్ ) హనుమంతు వాక, ఎల్ వి ప్రసాద్ ఐ ఇన్స్టిట్యూట్ వారు రెటినోబ్లాస్టోమా అనే కంటి క్యాన్సర్ కు సంబంధించి అవగాహన కల్పించుటకు నిధులు సేకరణ కొరకు గత రెండు సంవత్సరాలుగా ప్రతి ఏడాది వైట్థాన్ పేరిట పరుగు కార్యక్రమం ఈనెల 26 న ఆదివారం ఆర్కే బీచ్ వద్ద నిర్వహిస్తున్నారు. శుక్రవారం వైట్థాన్ రన్ కార్యక్రమానికి సంబంధించిన టి-షర్టును విశిష్ట అతిధులు డా పి.జె.శ్రీనివాస్, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ప్రెసిడెంట్, డా బాపారావు, సెక్రటరీ, బాలకృష్ణ రాయ్, ప్రెసిడెంట్, వైజాగ్ రన్నర్స్ సోసైటీ, ఎల్ వి పి ఈ ఐ ప్రతినిధులు డా వీరేందర్ సచ్ దేవా, క్యాంపస్ హెడ్ డా సునీత.జి, ఓక్యులర్ అంకాలజిస్ట్ సమక్షంలో అర్జున్ పురస్కార గ్రహీత బాక్సింగ్ కోచ్ సీరా జయరాం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా టీ షర్ట్ ఆవిష్కరించారు .ఈ సందర్భంగా డాక్టర్ సునీత, ఓక్యులర్ అంకాలజిస్ట్, డా వీరేందర్ సచ్ దేవా మాట్లాడారు. వైటాథాన్' -2024 రన్ 26 మే 2024 ఆదివారం ఉదయం 5.30 గంటలకు కాళీమాత గుడి, %=ఖ% బీచ్, విశాఖపట్నం వద్ద 10 కి.మీ, 5 కి.మీ 3 కి.మీ క్యాటగిరులలో నిర్వహిస్తారు. ఈ వైటాథాన్' నందు పాల్గొనుటకు నమోదు కొరకు https://rzp.io/l/tri33LM4E

## ఆచార్య జర్రా అప్పారావుకు చందు సాహిత్య పురస్కారం ప్రదానం

విశాఖపట్నం, మే 18.ఆచార్య చందు సుబ్బారావు లిటరరీ, కల్చరల్ ట్రస్ట్ సాహిత్య సేవా పురస్కారం 2024 సం?నకు ఆంధ్ర విశ్వ విద్యాలయం తెలుగు శాఖ అధ్యక్షులు ఆచార్య జర్ర అప్పారావుకు ప్రధానం చేసారుశనివారం పబ్లిక్ లైబ్రరీ లో జరిగినకార్యక్రమం ట్రస్ట్ చైర్మన్ , యుపిఎస్సి మాజీ సభ్యులు ఆచార్య కె యస్. చలం అధ్యక్షతన జరిగిందిఆయన అధ్యక్ష ఉపన్యాసం చేసూఆదివాసుల జీవిత చరిత్రను వెలుగులోకి తెచ్చిన ఆచార్య జర్రా అప్పారావుకు చందు సాహితీ పురస్కారం ఇవ్వడం గర్వకారణం అన్నారు. ఆదివాసీల జీవిత చరిత్ర గురించి రాసినవారు చాలా అరుదుగా ఉన్నారన్నారు. ఒడిషా రాష్ట్రం నుంచి ఆదివాసీలపై రాసిన కవిత్వం ద్వారా నాలుగు జ్ఞానపీఠ అవార్డులు పొందారని తెలిపారు.ఆదివాసులు లేకపోతే ఈ ప్రాంతం అస్తిత్వానికి వారే మూల పురుషులు అన్నారుఅశోకుని యుద్ధం చేసిన గొప్ప పోరాట యోధులని తెలిపారు. ఆదివాసీల చరిత్ర, రచనలు, సాహిత్యం మరిన్ని రావాల్సిన అవసరం ఉందన్నారు. వారి జీవితాలు గురించి తగిన సాహిత్యం రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. స్వాతంత్రం వచ్చాక ఐదు కోట్ల మంది ఆదివాసీలు స్థానం చలనం పొందారని తెలిపారు. ఆది కవి నన్నయ విశ్వవిద్యాలయం పూర్వ వైస్ చాన్సలర్ ఆచార్య ముర్రు ముత్యాలనాయుడు ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడుతూ...జీవితంలో ప్రధానంగా తెలుసుకోవాల్సిన రెండు ముఖ్య విషయాలని, పుట్టినరోజు గొప్పతనం మనం ఎందుకు పుట్టామో తెలుసుకోవడం గొప్ప విషయాలన్నారు. సమాజంలో గుర్తింపు పొందడం కంటే పదవులు గొప్పవి కాదని తెలిపారు. గిరిజన ప్రాంతాలు వెనుకబడినవున్నా, ఇక్కడి ప్రకృతి సంపదను దోచుకుంటున్నారన్నారు. ఆచార్య చందు సుబ్బారావు మాట్లాడుతూ జర్రా అప్పారావు తెలుగు సాహిత్యం ,ఆదివాసీల చరిత్రను వెలుగులోకి తెచ్చారన్నారు. ఆచార్య జర్రా అప్పారావు గూర్చి ఆచార్య వెలమల సిమ్మన్న ప్రసంగిస్తూ తెలుగు సాహిత్యాన్ని ప్రజల వద్దకు తీసుకెళ్లిన ఘనత తెలుగు శాఖ అధ్యక్షులు ఆచార్య జర్ర అప్పారావు కృషి, నిబద్ధత వుంది అన్నారు .చాలాకాలం తరవాత విశాఖ భూమి పుత్రుడు తెలుగు శాఖ అధ్యక్షుడయ్యాడయ్యాడు అన్నారు. అతిథులంతా ఆచార్య జర అప్పారావు కు అవార్డు ప్రధానం చేసి, 10 వేల రూపాయలు నగదు, మెమోంటో శాలువతో సత్కరించి జ్ఞాపికను అందజేసారు. ఎమ్మెల్సీ ఆచార్య కుంభ రవిబాబు మాట్లాడుతూ సమాజాన్ని ప్రభావితం చేసే సాహిత్యం జర్రా అప్పారావు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ డి ఆర్ కె రావు, మేడ మస్తాన్ రెడ్డి ,డాక్టర్ డివి సూర్యరావు ,అదపా రామకృష్ణ, జీకేడి ప్రసాద్, హనుమంతరావు పోతన, జగదీశ్వరరావు తదితరులు పాల్గొన్నారు



## జోన్-2 పరిధిలో 20న తాగునీటికి అంతరాయం

### జీవీఎంసీ కమిషనర్ సీఎం సాయికాంత్ వర్మ



విశాఖపట్నం మే 18:- మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ జోన్-2 నందు పలు ప్రాంతాలలో మే 20వ తేదీన తాగునీరుకు అంతరాయం ఏర్పడునని జీవీఎంసీ కమిషనర్ సీఎం సాయికాంత్ వర్మ శనివారం పత్రికా ప్రకటన ద్వారా రెండవ జోన్ ప్రజలకు తెలిపారు. జీవీఎంసీ తాగునీటి విభాగం ప్రజలకు మెరుగైన త్రాగునీరు సరఫరా చేయు నిమిత్తం బోని గ్రామం వద్ద ఉన్న గోస్తని హెడ్ వాటర్ వర్క్స్ నుండి తగరపువలస వరకు నూతనంగా 400 %ఎ% మందం కలిగిన పైపులైన్లు వేస్తున్నందున మే 20వ తేదీ సోమవారం 2వ జోన్ పరిధిలోని బోయిపాలెం హౌసింగ్ కాలనీ, పరదేశి పాలెం, ఈ.డబ్ల్యూ.ఎస్ కాలనీ, పరదేశి పాలెం విలేజ్, బోరవాణి పాలెం విలేజ్, మారికవలస విలేజ్, పి.పి.2 హౌసింగ్ కాలనీ, సాయిరాం కాలనీ ఫేస్ 2%ద%3, జి సి సి లేఅవుట్, భగవాన్ దాస్ కాలనీ, రేవళ్లపాలెం, ఎం ఎస్ ఆర్ లేఅవుట్, సంపత్ నగర్, సాయి ప్రియ లేఅవుట్, గాయత్రీ నగర్ హౌసింగ్ కాలనీ, పీఎం పాలెం మొదటి బస్ స్టాప్ ఏరియా, స్టేడియం వెనుక ఏరియా నందు తాగునీరు సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని ఈ తాగునీటి సరఫరా అంతరాయానికి ప్రత్యామ్నాయంగా ట్యాంకర్ల ద్వారా పైన తెలిపిన ప్రాంతాలలో ప్రజలకు నీటి సరఫరా చేయబడునన్నారు, కావున ప్రజలకు కలుగు అసౌకర్యానికి చింతిస్తూ జివిఎంసి మంచినీటి సరఫరా విభాగం వారికి నగర ప్రజలు సహకరించవలసినదిగా కమిషనర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## ఘనంగా కన్యకా పరమేశ్వరి జయంతి



దేవరాపల్లి, మే 18, మేజర్ న్యూస్ : వైశాఖ మాస శుద్ధ దశమి శనివారం మండలంలోని పలు ఆలయాల్లో శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి జన్మదినం మహోత్సవాలు ఘనంగా జరిగాయి.శ్రీ కన్యకా పరమేశ్వరి ఆర్యవైశ్య సంఘంలో ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజామున అమ్మవారి నామ భజన, సంకీర్తనలతో వైభవంగా మహోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## బాలల హక్కుల పరిరక్షణలో కీలక పాత్ర పోషించాలి:ఎస్సి పిసిఆర్



విశాఖపట్నం:బాలల హక్కులు,వారి సంక్షేమంపై ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్(ఎస్సి పిసిఆర్)ఆరు జిల్లాల(శ్రీకాకుళం,విజయనగరం,మన్యం,విశాఖ,అనకాపల్లి,అల్లూరి సీతారామరాజు)స్త్రీ,శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్లు,జిల్లా బాలల సంరక్షణ అధికారులతో ఆర్జేడీ జి.చిన్మయి దేవి నేతృత్వంలో క్రిష్ణా పురం మహిళా ప్రాంగణంలో శనివారం సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సమీక్షలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్ పర్సన్ కేసలి అప్పారావు అధ్యక్షత వహించగా కమిషన్ సభ్యులు గొండు సీతారాం పాల్గొన్నారు ముందుగా వీరు 6 జిల్లాల్లో ఇంతవరకు నమోదైన బాల్య వివాహాలు,పోలీసులు నమోదు చేసిన ఎఫ్ఐఆర్ ల వివరాలు, గ్రామ స్థాయిలో వీటి నిర్మూలనకు ఏర్పాటు చేసిన కమిటీలు,వాటిలో ప్రజా ప్రతినిధుల పాత్ర,బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు చేపడుతున్న ప్రణాళికాయుత చర్యలు,కార్మిక శాఖ సమన్వయంతో ఎటువంటి చర్యలు చేపట్టారు,బాల యాచకులు నిర్మూలనకు,వారిని అదుపులోకి తీసుకున్నాక వారి విద్యాభ్యాసం,అభివృద్ధికి చేపట్టే చర్యలపై ఆరా తీశారు,ప్రభుత్వం అనాధ,పేద పిల్లలకు మిషన్ వాత్సల్య పథకం ద్వారా అందిస్తున్న సంక్షేమ పథకాలు వారికి చేరవేస్తున్న విధి విధానాలపై జిల్లాల వారీగా లెక్కలతో పాటు అడిగి తెలుసుకున్నారు,అధికారిక దత్తత కార్యక్రమాలపై జిల్లా బాలల సంరక్షణ అధికారుల సమన్వయంతో ఎటువంటి ప్రచార,అవగాహనా కార్యక్రమాలు చేపట్టారో నివేదికల ద్వారా సమాచారం రాబట్టార అలాగే ఈ ఏడాది ఉచిత విద్యా నిర్బంధ హక్కు చట్టం ద్వారా ప్రభుత్వం కేటాయించిన సీట్లుపై ఆయా పాఠశాలల యాజమాన్యాలు తిరస్కరిస్తే జిల్లా విద్యా శాఖాధికారుల సమన్వయంతో చేపడుతున్న చర్యలు క్షుణ్ణంగా సమీక్ష నిర్వహించార అనంతరం కమిషన్ చైర్ పర్సన్ కేసలి అప్పారావు,సభ్యులు సీతారాం మాట్లాడుతూ తమ కమిషన్ సారధ్యంలో రాష్ట్రంలో ప్రాంతీయ స్థాయి సమావేశాలు నిర్వహించి అధికారుల సమన్వయంతో బాలల హక్కులు,వారి సంక్షేమానికి ఇతోధిక కృషి చేస్తోందని అన్నారు, ఈ సమీక్షలో అధికారులు ప్రస్తుటించిన అంశాలు, అలాగే ప్రతీ జిల్లాలో తమ దృష్టికొచ్చిన బాలల సమస్యలను క్షుణ్ణంగా పరిశీలించి వాటిని త్వరితగతిన పరిష్కరించేందుకు ఆయా జిల్లాల కలెక్టర్లు,పోలీసు ఎస్పీలతో పాటు ఉన్నతాధికారులకు ఎప్పటికపుడు ఆదేశాలు జారీ చేస్తూనే ఉన్నామన్నారు,అలాగే అవి పూర్తి స్థాయిలో పరిష్కారమయ్యేవరకు నిరంతర పరిశీలన జరుపుతూనే ఉన్నామని అన్నారు. ఈ సమావేశంలో శ్రీకాకుళం సి డబ్లుసి చైర్ పర్సన్ యు.శ్రీలక్ష్మి,విశాఖ జిల్లా చైర్ పర్సన్ ఎం.ఆర్.ఎల్.రాధ,విజయనగరం సి.డబ్లు.సి.సభ్యులు ఎస్.చిట్టిబాబు,ఐసిడిఎస్ శ్రీకాకుళం పి.డి.బి.శాంతి శ్రీ,మన్యం జిల్లా పి.డి.ఎం.ఎన్.కుమారి, విజయ నగరం పి.డి.శాంతి కుమారి,విశాఖ జిల్లా పి.డి.జయదేవి,అనకాపల్లి పి.డి.అనంత లక్ష్మీ, ఏఎస్సార్ జిల్లా పి.డి.సూర్యకుమారి,ఆరు జిల్లాల బాలల [illegible] కె.వి.రమణ,బి.హెచ్.లక్ష్మీ,నాగరాజు,వై.నాగరాజు,ఎం.ఏ.నాయుడు, పి.లక్ష్మీ,విశాఖ జిల్లా పి.ఒ.ఎన్. ఐ.సి.రమేష్, నోడల్ అధికారి కె.ఎల్.ఆర్.కే.కుమారి తదితరులు పాల్గొన్నారు.

## అమెజాన్ ఫ్రెష్ లో లస్సీస్, ఐస్ క్రీంస్ తో పాటు 20 రకాల మామిడి పళ్ళు

విశాఖపట్నం: అమెజాన్ ఫ్రెష్ ఇటీవల మ్యాంగో స్టోర్ ను ప్రారంభించింది. అమెజాన్ ఫ్రెష్ పై 20 కి పైగా మామిడి పండ్ల రకాలతో, భారతదేశంవ్యాప్తంగా ఉన్న కస్టమర్స్ బంగినపల్లి మామిడి పండ్లను ఎంతో ఆనందించారు. రత్నగిరి ఆల్ఫోన్సో, సింధూర, తోతాపురి, మరియు కేసర్ లు ఈ సీజన్ లో ఇతర ప్రసిద్ధి చెందిన మామిడి పండ్ల రకాలు. పండ్ల నాణ్యత, ఆరోగ్యం, భద్రతను నిర్ధారించడానికి, అమెజాన్ ఫ్రెష్ లో ఉన్న అన్ని మామిడి పండ్లు కార్బైడ్ రితంగా, సురక్షితంగా పండించబడ్డాయి మరియు అవి కస్టమర్స్ ను చేరుకోవడానికి ముందు కఠినమైన 4 స్టెప్స్ నాణ్యతా తనిఖీ ప్రక్రియలకు గురయ్యాయి.శ్రీకాంత్ శ్రీరామ్, డైరెక్టర్, అమెజాన్ ఫ్రెష్ ఇన్ ఇలా అన్నారు, "ఈ వేసవిలో, అమెజాన్ ఫ్రెష్ పై మామిడి పండ్లు, ఐస్ క్రీంస్ మరియు పాల ఉత్పత్తుల కోసం డిమాండ్ ఎంతగానో పెరిగిందని మేము తెలుసుకున్నాము. మ్యాంగో ఫ్లేవర్ గల ఐస్ క్రీంస్, మామిడి ఆధారిత డైరీ పానియాలు (లస్సీ, యోగర్ట్, షేక్స్) మరియు ఐస్ క్రీంస్ మరియు డైరీ పానియాల శ్రేణులను విక్రయించే యూనిట్స్ లో సంవత్సరానికి 43 శాతం ఇయర్-ఆన్-ఇయర్ పెంపుదల కలిగింది. ముఖ్యంగా, మా కస్టమర్ బేస్ ఐస్ క్రీం కోసం చేసే షాపర్స్ లో 20% మరియు డైరీ మరియు డైరీ ప్రత్యామ్నాయ పానియాల్లో కొనుగోలు కోసం 33 శాతం పెరిగింది అన్నారు.

కొప్పిశెట్టి మురళీకృష్ణకు 'గ్లోబల్ యూత్

## లీడర్ అచీవ్మెంట్%-%2024' అవార్డు

ముంబయిలో పురస్కారం అందుకున్న ప్రతిభావంతుడు




విశాఖపట్నం: డైరెక్ట్ సెల్లింగ్ మార్కెటింగ్లో ప్రతిభ కనబరుస్తున్న విశాఖలోని గాజువాక వాసి కొప్పిశెట్టి మురళీకృష్ణకు 'గ్లోబల్ యూత్ లీడర్ అచీవ్మెంట్%-%2024' అవార్డు వరించింది. ముంబయిలోని షణ్ముకానందలో శుక్రవారం జరిగిన ఓ ప్రత్యేక కార్యక్రమంలో కెంగన్ వాటర్ కంపెనీ తరపున వరుసగా రెండోసారి కూడా మురళీకృష్ణ అవార్డు అందుకున్నారు. నెట్వర్క్ ఎక్స్ప్రెస్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి దేశ వ్యాప్తంగా 3వేల మంది హాజరుకాగా డైరెక్ట్ సెల్లింగ్ ఇండస్ట్రీలోని పలు కంపెనీల తరపున ప్రతినిధులు పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా ఉత్తమ ప్రతిభ కనబర్చిన పలువురికి అవార్డులందజేశారు. బెస్ట్ యూత్ లీడర్గా కూడా మురళీకృష్ణ సేవల్ని పలువురు కొనియాడారు. నెట్వర్క్ ఎక్స్ప్రెస్ సంస్థ తరపున ప్రముఖ యూట్యూబ్ ట్రైనర్ దీపక్ బజాజ్ చేతుల మీదుగా మురళీ అవార్డు అందుకున్నారు. అదే విధంగా మురళీని ఎప్పటికప్పుడు ప్రోత్సహిస్తూ వస్తున్న సోమంచి జగన్నాథ శాస్త్రికి 'గ్లోబల్ అంబాసడర్ ఫర్ వాటర్ ఎనర్జర్' అవార్డు వరించగా, సోమంచి ప్రకాశ్ శాస్త్రి తదితరులు ముంబయిలో జరిగిన సదస్సులో పాల్గొన్నారని నిర్వాహకులు ఓ ప్రకటనలో తెలిపారు.

## 50% రాయితీపై పచ్చి రొట్ట విత్తనాలు



**బాడంగి, మే 18, మేజర్‌న్యూస్:** ఖరీఫ్ 2024 సీజన్ కి వ్యవసాయశాఖ ద్వారా రైతులకు అవసరమైన పచ్చి రొట్ట విత్తనాలుజీలుగ, కట్టె జనుము, పిల్లిపేసర రైతుభరోసా కేంద్రాలు ద్వారా రైతులకి 50% రాయితీపై పంపిణీకి సిద్ధంగా ఉ న్నాయని రేజేరు వ్యవసాయ సహాయకులు వి సాయికు మార్ అన్నారు శనివా రం ఆయన విలేకరులతో మాట్లాడుతూరేజేరు రైతుభరోసా కేంద్రం లో 17క్విం టాలు విత్తనాలు వచ్చి ఉన్నాయని ప్రస్తుతం వాటికి ఆర్ బి కే నందు మొలక శాతం పరీక్షలు నిర్వహించడం జరిగిందని సోమవారం నుండి డి కృషి విధానం లో రైతులు బయోమెట్రిక్ తీసుకుని రైతులుకి పంపిణీ చేయడం జరుగు తుంది అని ఆయన అన్నారు కావాల్సిన రైతులు ఆర్ బి కె కు వచ్చి తీసుకోవాలని కోరారు.

### బాడంగి గ్రంథాలయంలో
## స్పోకెన్ ఇంగ్లీష్ పై అవగాహన



**బాడంగి, మే 18, మేజర్‌న్యూస్:** విజయనగరం జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి వారి ఆదేశాలు మేరకు బాడంగి గ్రంథాలయంలో 24 రోజులు పాటు వేసవి విజ్ఞాన తరగతులు నిర్వహణా లో భాగంగా శనివారం పింద్రంగి వలస ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు వై. రవి బాబు విద్యార్థిని విద్యార్థులకు స్పోకెన్ ఇంగ్లీషు క్లాసు బోధించడతో పాటు నేటి సమాజంలో పిల్లలు ఏవిధంగా ఉండాలి చెడు అలవాట్లకు ఏవిధంగా దూరంగా ఉండాలి అనే దానిపై పలు సూచనలు సలహాలు ఇచ్చారు అదేవిధంగా లైబ్రరీ స్టూడెంట్ పిల్లలతో కథలు చవించడం చెప్పించడం, జీకే ప్రశ్నలకు పై అవగాహన కల్పించారు ఈ సందర్భంగా బాడంగి గ్రంథాలయాధికారి ఆర్. దుర్గా ప్రసాద్ మాట్లాడుతూ ఈ వేసవి శిక్షణా తరగతులకు వచ్చే విద్యార్థిని, విద్యార్థులకు చదువుతో పాటు ఆటలు,పాటలు తరగతి గదులలో బోధించే పాఠాలతో సంబంధం లేకుండా నేటి పోటీ ప్రపంచంలోను ,సమాజంలో పిల్లలు ఏవిధంగా ఉండాలి అనే అంశంపై పిల్లలకు అవగాహన కల్పించడం జరుగుతుంది కావున తల్లిదండ్రులు తమ పిల్లలను ఈ వేసవి శిక్షణా తరగతులకు పంపించాలని ఆయన కోరారు.

## శ్రీకాకుళం జిల్లా ఓటింగ్ 75.29 శాతం

**నరసన్నపేట, మే 18, మేజర్‌న్యూస్:** శ్రీకాకుళం జిల్లాలో75.29 శాతం పోలింగ్. జిల్లాలోని ఎనిమిది అసెంబ్లీ నియోజకవర్గాల్లో పోస్టల్ బ్యాలెట్ మినహాయించి మొత్తం 18,75,934 మంది ఓటర్లలో 14,12,416 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఈ మేరకు 75.29 శాతం ఓటింగ్ నమోదైంది. పురుష ఓటర్లు 9,29,859 మంది ఉండగా 6,82,324 మంది, మహిళల ఓట్లు 9, 45, 945 ఉండగా 7,30,075 మంది ఓటు వేశారు. 2009లో ఉమ్మడి జిల్లాలోని పది నియోజక వర్గాల్లో 74.42 శాతం, 2014లో 75.02శాతం, 2019లో 75.31 శాతం పోలింగ్ నమోదైంది.ఈ ఎన్నికల్లో... (2024) ఇచ్ఛాపురంలో 2,68,202 మంది ఓటర్లలో 1,87,136 (69.77 శాతం) మంది ఓటు వేశారు. పలాసలో 2,19,348 మంది ఓటర్లకు గాను 1,64,805(75.13 శాతం) ఓట్లు పోలయ్యాయి. టెక్కలి లో 2,36, 327 మంది ఓటర్లకు గాను 1,86,963 (79.11) మంది ఓట్లు వేశారు. పాతపట్నం లో 2,25,313 మందికి గాను 1,58, 547(70.37) మంది ఓట్లు వేశారు. శ్రీకాకుళం లో 2,73,260 మంది ఓటర్లలో 1,84,254 (67.43 శాతం) మంది, ఆమదాలవలసలో 1,93,858 ఓటర్లలో 1,54,164 (79.52 శాతం) మంది, నరసన్న పేటలో 2,14,866 మంది ఓటర్లకు 1,73,056 (80.54) మంది, ఎచ్చెర్లలో 2,44,760 మంది ఓటర్లలో 2,03, 493 (83.14) మంది ఓట్లు వేయగా రాజాంలో 75.82 శాతం, పాలకొండ లో 74.03 శాతం పోలింగ్ నమోదైంది. పోస్టల్ బ్యాలెట్ ఇక పోస్టల్ బ్యాలెట్లు జిల్లాలో 22,565 ఉండగా శ్రీకాకుళం పార్లమెంట్ స్థానానికి 20,573 మంది ఓటు వేశారు. అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా ఇచ్ఛాపురంలో 1879 మంది, పలాసలో 2040 మంది, టెక్కలిలో 3040 మంది, పాతపట్నంలో 2602 మంది, శ్రీకాకుళంలో 4882 మంది, ఆమదాలవలస లో 3156 మంది, ఎచ్చెర్లలో 1992 మంది, నరసన్నపేటలో 2974 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు.

### రాజరాజేశ్వరి సమేత రాజలింగేశ్వర స్వామి
## కళ్యాణానికి అంకురార్పణ



**రావికమతం, మే 18, మేజర్‌న్యూస్:** రాజరాజేశ్వరి సమేత రాజా లింగేశ్వర స్వామి, శ్రీదేవి భూదేవి సమేత కేశవ స్వామి వారి కళ్యాణ మహోత్సవానికి చైర్మన్ గుమ్మడి దొరబాబు శనివారం పెళ్లిరాట వేశారు. మండలంలో కొత్తకోట శివ కేశవ ఆలయంలో ఈనెల 19 నుంచి ఐదు రోజులపాటు కళ్యాణ మహోత్సవం భక్తిశ్రద్ధలతో అత్యంత ఘనంగా నిర్వహించనున్నామని చైర్మన్ తెలిపారు . ఆలయ పురోహితులు ఆర్ విజయభాస్కర్ ఆధ్వర్యంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ ఈవో ఆశా కిరణ్మయి పరిరక్షణలో కమనీయమైన కళ్యాణ ఉత్సవానికి అవసర మైన ఏర్పాట్లు పూర్తి అయ్యాయి.

### రోడ్ల పై ఉన్న గోతులను
## తక్షణమే పూడ్చి వేయాలి
### : మున్సిపల్ కమిషనర్



**బొబ్బిలి, మే 18, మేజర్‌న్యూస్:** మున్సిపల్ పరిధిలోని పలు రోడ్ల పై ఉన్న గోతులను తక్షణమే పూడ్చి వేయాలని సంబంధించిన మున్సిపల్ సిబ్బంది ని మున్సిపల్ కమిషనర్ ఎల్ రామలక్ష్మి ఆదేశించారు. ఈ మేరకు శనివారం కమిషనర్ ఎల్. రామలక్ష్మి సంబంధించిన సెక్రటరీలతో గొల్లపల్లి అమ్మవారి సినిమానోత్సవం తిరుగు ప్రాంతాలలో జరుగుతున్న పనులను పరిశీలించారు. అనంతరం గొల్లపల్లి, మార్కెట్ రోడ్డు, రావు వారి వీధి మరియు మెయిన్ రోడ్ ఏరియాలలో చేపడుతున్న రోడ్ల మరమ్మత్తు పనులను మరియు కల్వర్టులపై కవర్ స్లాబులను ఏర్పాటు చేయుటను పరిశీలించారు. సిరిమాను తిరిగినప్పుడు ఎటువంటి ఆటంకం కలుగకుండా ఉండేవిధంగా రోడ్ల పైన ఉన్న డేబ్రీస్ మరియు ఇంటి నిర్మాణ సామాగ్రిని తొలగించాలని ఏవైనా ఆక్రమణలు చేయవలసివస్తే వెంటనే చేయాలని టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ వారికి ఆదేశించారు. సమయం తక్కువగా ఉన్నందున పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు.

## అప్పలరాజుకు గౌరవ డాక్టరేట్ అవార్డు ప్రధానం



**పూసపాటిరేగ, మే 18, మేజర్‌న్యూస్:** మండలంలోని చౌడమ్మ అగ్రహారం పంచాయతీకి చెందిన మాజీ సర్పంచ్, మైలాన్ కాంట్రాక్టర్ వర్కర్స్ యూనియన్( ఎం సి యు ) నాయకుడు, సామాజికవేత్త అయిన నల్ల అప్పలరాజుకు బెంగళూరు విరిచ్యువల్ యూనివర్సిటీలో గౌరవ డాక్టరేట్ లైఫ్ టైం అవార్డు వరించింది.విశేషమైన పలు సేవా కార్యక్రమాలను అందించినందుకుగాను బెంగళూరులోని యూనివర్సిటీలో అప్పలరాజుకు గౌరవ డాక్టరేట్ సర్టిఫికెట్ తో పాటు ప్రత్యేక షీల్డ్ ను నిర్వాహకులు శనివారం అందజేశారు. అప్పలరాజు కరోనా వంటి విపత్కర సమయంలో కరోనా మహమ్మారిని నివారించే చర్యల్లో భాగంగా ప్రజలకు 2 లక్షల వరకు మాస్కులను అందించడమే కాకుండా అవగాహన కార్యక్రమాలను నిర్వహించారు.

అంతేకాకుండా కరోనా సమయంలో ప్రజల పడే ఇబ్బందులను చూసి ఉచితంగా నిత్యవసర వస్తువులను కూడా అప్పట్లో అందించారు.నిరుపేద విద్యార్థులకు 7,పదో తరగతి చదివేవారికి ఉచితంగా స్కాలర్షిప్లను అందించడంతోపాటు సమీపంలో ఉన్న పరిశ్రమలకు చెందిన వాహనాలకు ఉచితంగా పార్కింగ్ స్థలాలను కేటాయించడంతోపాటు రహదారుల ప్రమాదాల నివారణకు ఆటో డ్రైవర్లకు శిక్షణ కార్యక్రమాలను కూడా నిర్వహించారు.ఇన్ని సేవా కార్యక్రమాలను అందించడంతో 20 దేశాలతో పోటీపడి గౌరవ డాక్టరేట్ అచీవ్మెంట్ అవార్డు దక్కడం ఆనందంగా ఉందని అవార్డు గ్రహీత నల్ల అప్పలరాజు సంతోషం వ్యక్తం చేశారు.

## రిమ్స్ వైద్యశాల ప్రాంగణంలో మజ్జిక పంపిణీ

### - వేసవికి ఉపశమనం మజ్జిక
### - మన ఆరోగ్యం, మన చేతుల్లోనే
### - ప్రతీ ఒక్కరు ఆరోగ్యంపై శ్రద్ధవహించాలి
### - రాజాం టౌన్ ఏఎస్ఐ ఎల్. రమణమ్మ



**శ్రీకాకుళం, మే 18, మేజర్‌న్యూస్:** వేసవికి ఉపశమనం పొందాలంటే మజ్జిక మంచి ఔషధమని, వాతావరణ మార్పులతో వడదెబ్బలు వచ్చే అవకాశాలు న్నందున ప్రతీ ఒక్కరూ తమ ఆరోగ్యంపై శ్రద్ధవహించాలని రాజాం టౌన్ ఏఎస్ఐ ఎల్.రమణమ్మ స్థానిక రిమ్స్ ప్రభుత్వ వైద్యశాల ప్రాంగణంలో శ్రీకాకుళం రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో శనివారం జరిగిన మజ్జిక పంపిణీ కార్యక్రమంలో తెలిపారు. వాతావరణంలో మార్పులతో జ్వరాలు, డెంగ్యూ వ్యాధులు వచ్చే అవకాశాలు న్నాయని, వేసవిలో ఆరుబయట దొరికే జంక్ ఫుడ్ కు వీలైనంత దూరంగా ఉండాలన్నారు. అలాగే ద్రవపదార్థాలను ఎక్కువగా తీసుకుంటే ఆరోగ్యంతో పాటు వడదెబ్బకు దూరంగా ఉండచ్చని, మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉంటుందన్నారు. [illegible] కాపాడుకోవాలన్నారు.

అనంతరం రెడ్ క్రాస్ నిర్వహిస్తున్న ముప్పై ఏడు వివిధ సేవలను గూర్చి అడిగి వివరంగా తెలుసుకొని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో సామాజిక సేవకులు ఉర్లం. శివతేజ, రెడ్ క్రాస్ ప్రతినిధులు జి.పవన్ కుమార్, నంది ఉమా శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## బైరిపురంలో ఊపందుకున్న ఉపాధి పనులు



**మరకముడిదాం, మే 18, మేజర్‌న్యూస్:** మరకముడిదాం మండలం లో గల బైరిపురం గ్రామ పంచాయతీలో ఉపాధి హామీ పనులు ఊపందుకున్నాయి. మండు టెండలో ఉపాధి హామీ కూలీలు చెరువులో సమయ పాలన పాటిస్తూ పని చేయడం తో ఇన్చార్జి ఏపీఓ మరియు ఈ.సి నరేంద్ర కుమార్ సంతృప్తి వ్యక్తం చేశారు.

శనివారం ఆయన బైరిపురం జగ్గమ్మ చెరువు ఉపాది హామీ పనులు ను పరిశీలించారు. 9,70,000 రూపాయిలు అంచనాలు తో చేపట్టిన పనిలో 27 గ్రూపులు 296 వేతన దారులు పనులు చేస్తున్నారు. ఈ సందర్భంగా ఈ.సి వేతన దారులుతో మాట్లాడుతూ, ప్రభుత్వ నిభంధనలు ప్రకారం సమయ పాలన పాటించాలని సూచించారు. అలాగే పెంచిన వేతనం 300 రూపాయిలు పొందాలంటే టెక్నికల్ అసిస్టెంట్, ఫీల్డ్ అసిస్టెంట్ ఇచ్చిన కొలతలు ప్రకారం పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ బూడి. శ్రీనివాస రావు, క్లస్టర్ టెక్నికల్ అసిస్టెంట్ పాల్గొన్నారు.

## గుర్తు తెలియని మహిళ మృతదేహాన్ని 24 గంటలలోపే ట్రేస్ చేసిన పోలీస్‌లు

### మృతు రాలుఒడిస్సా గజపతి జిల్లా రొగడగ్రామానికి చెందిన రుట్ బుయాన్‌గా గుర్తింపు



**సీతంపేట, మే 18, మేజర్‌న్యూస్:** ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా పాలకొండ నియోజక వర్గం సీతంపేట మండలం పులిపుట్టి గ్రామ సమీపంలోని ఎర్ర చెరువు వద్ద ఓ వివాహిత మృతదేహాన్ని శుక్రవారంపోలీసులు కనుగొన్న విషయం అందరికీ తెలిసిందే. వివాహిత వయసు సుమారు 35 నుంచి 40 సంవత్సరాలు ఉంటుందని, మృతి చెందిన మహిళ శరీరంపై కత్తిగాట్లు ఉన్నాయని కూడా తెలిపారు. మృతి చెందిన మహిళ కోసం ఆరా తీసిన పోలీసులు 24 గంటలు గడవక ముందే గుర్తించారు. మృతురాలు ఒడిశా రాష్ట్రంలో గజపతి జిల్లా లో భుభాని పరిధిలో రోగడ గ్రామానికి చెందిన రుట్ బుయాన్ మ హిళ గా గుర్తించామని శనివారం ఎస్ ఐ జగదీశ్ నాయుడు తెలిపారు.డిఎస్పి కృష్ణారావు ఆధ్వర్యంలో సిఐ చంద్రమౌళి, ఘటనా స్థలంను పరిశీలించి క్లూస్ టీం, పోలీస్ సిబ్బంది మృతురాలి వివరాలు ట్రేస్ చేసినట్టు తెలిపారు. ఐతే మృతురాలిని ఎవరు మర్డర్ చేశారు.

ఎర్రచెరువికి తెచ్చి చంపారా, అక్కడెక్కడో చంపి ఎర్ర చెరువుకి తెచ్చారా, అన్నదానిపై పోలీసులు ఆరా తీస్తున్నారు.

## ఓటర్ లెక్కింపుకు ఏర్పాట్లు పక్కా ఉండాలి

### - భద్రత చర్యలలో రాజీలేని ప్రదర్శన అవసరం
### - జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్



**పార్వతీపురం, మే 18, మేజర్‌న్యూస్:** ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రశాంతంగా సజావుగా సాగేందుకు చేస్తున్న ఏర్పాట్లు పక్కాగా ఉండాలని ఎక్కడ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా అధికారులు అప్రమత్తంగా విధులు చేపట్టాలని అలాగే భద్రత వైఫల్యాలకు తావు లేకుండా పోలీస్ శాఖ అప్రమత్తం కావాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ దిశా నిర్దేశం చేశారు. శనివారం ఉదయం బుల్లి భద్ర ప్రాంతంలో ఉన్న ఉద్యానవన కళాశాల క్షేత్రంలో ఏర్పాటు చేసిన ఈవీఎంల స్ట్రాంగ్ రూములు అలాగే జిల్లా వ్యాప్త నియోజకవర్గాల ఓట్ల లెక్కింపు ప్రక్రియ, అరకు పార్లమెంట్ పరిధి ఓట్ల లెక్కింపు కేంద్రాలను జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్‌తో కలిసి పరిశీలించారు. ముందుగా స్ట్రాంగ్ రూముల వద్ద అలాగే వాటర్‌ల లెక్కింపు కేంద్రాల వద్ద వచ్చే నెల నాలుగో తేదీన చేపట్టబోయే లెక్కింపు ప్రక్రియ సమయంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీస్ శాఖ తీసుకోవాల్సిన చర్యలపై ఎస్పీతో చర్చించారు. ఈవీఎంల భద్రత విషయంలో ఇప్పటికే అమల్లో ఉన్న మూడు అంచల భద్రత మాదిరి రానున్న రోజుల్లో ఓట్ల లెక్కింపు రోజు కూడా లెక్కింపు కేంద్రంలో మూడంచెల భద్రతను ఏర్పాటు చేయాలని సూచించారు.

లెక్కింపు రోజున అధిక సంఖ్యలో ప్రజలు కేంద్రానికి వచ్చే అవకాశం ఉన్నందున నిలువరించేందుకు భారీ వాహనాలకు ఆ రూట్ లో రాకుండా పోలీస్ శాఖ చర్యలు చేపట్టి ప్రత్యామ్నాయ మార్గాలను ఆలోచించాలని తెలిపారు. గుర్తింపు కార్డు ఉన్న వివిధ పార్టీలకు చెందిన సాధారణ ఏజెంట్లకు మాత్రమే ప్రధాన రహదారి గుండా లెక్కింపు కేంద్రానికి అనుమతి ఇచ్చే విధంగా పోలీస్ శాఖ అప్రమత్తం కావాలని తెలిపారు. ఎంపీ లెక్కింపు గదులను సిద్ధం చేయండి... జిల్లాలో నాలుగు అసెంబ్లీ నియోజకవర్గాలతో పాటు అరకు పార్లమెంట్ స్థానానికి చెందిన ఓట్ల లెక్కింపు చేపట్టడానికి వీలుగా గదులను సిద్ధం చేయాలని ఇన్చార్జి డిఆర్ఓ జీ కేశవరావు నాయుడుకు ఆదేశించారు. లెక్కింపు రోజు ముందు రోజు కేంద్రానికి సమీపంలో గల గ్రామాలలో ఆ గ్రామానికి చెందిన ప్రజలు మాత్రమే ఉండాలని ఇతరులు ఉం దరాదని అందుకు సంబంధించి దండోరా వేయించాలని సూచిం చారు. ఈయ నతో పాటు పార్వతిపురం నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి ఆర్డీవో కే హేమలత, ఏ ఎస్ పి ఓ దిలీప్ కిరణ్, కంట్రోల్ రూమ్ ఓ ఎస్ డి ఆర్ వి సూర్యనారాయణ, పాలకొండ డి.ఎస్.పి. ఎస్.ఆర్ హర్షిత తదితరులు పాల్గొన్నారు.

## స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద భద్రత పటిష్టంగా ఉండాలి

### - రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముకేశ్ కుమార్ మీనా
### - జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ మనజిర్ జిలాని సమూన్, ఎస్పీలతో కలిసి స్ట్రాంగ్ రూమ్‌ల పరిశీలన



**శ్రీకాకుళం, మే 18, మేజర్‌న్యూస్:** ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూంల వద్ద పటిష్టమైన భద్రత పాటించే చర్యలు చేపట్టాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముకేశ్ కుమార్ మీనా ఆదేశించారు. శ్రీ శివానీ ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన ఈవీఎంల స్ట్రాంగ్ రూంలను రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారితో పాటు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ మనజిర్ జిలాని సమూన్ , జిల్లా ఎస్పీ జి.ఆర్. రాధికలతో కలిసి శనివారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనుక్షణం అప్రమత్తంగా ఉండాలన్నారు. శ్రీకాకుళం పార్లమెంటుతో పాటు, ఎనిమిది శాసన నియోజకవర్గాలకు సంబంధించిన స్ట్రాంగ్ రూమ్‌లను క్షుణ్ణంగా పరిశీలించారు. అక్కడ ఉన్న భద్రతా పరిస్థితులను గమనించారు. తలుపులకు వేసిన తాళాలను, తాళాలకున్న సీళ్లను క్షుణ్ణంగా పరిశీలించారు. అన్ని చోట్లా సీసీ కెమెరాలు పరిశీలన చేశారు. తనిఖీ అనంతరం సందర్శకుల రిజిష్టర్ లో ఆయన సంతకం చేశారు. మూడంచెలు గల కేంద్ర పోలీసు బలగాల గార్డును, జిల్లా ఆర్మ్ పోలీసు గార్డు, సివిల్ పోలీసు బందోబస్తులను ఆయన పరిశీలించారు. ఇక్కడి పరిస్థితులను నిరంతరం పర్యవేక్షించాలన్నారు. అనధికార వ్యక్తులను స్ట్రాంగ్ రూంలు ఉన్న ప్రాంతంలోకి ఎట్టిపరిస్థితుల్లోనూ అనుమతించరాదన్నారు. ఎలక్షన్ కమిషన్ నిబంధనల ప్రకారం అన్ని విధాలుగా జాగ్రత్తలు వహించాలన్నారు. ఈవిఎం కంట్రోల్ రూంను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ తమీమా అన్సారియా, టెక్కలి రిటర్నింగ్ అధికారి, సబ్ కలెక్టర్ నూరుల్ కమర్, జిల్లా పరిషత్ సీఈవో వెంకటేశ్వరరావు, డిపిఓ వెంకటేశ్వరరావు, ఆయా నియోజకవర్గాలకు సంబంధించి రిటర్నింగ్ అధికారులు డాక్టర్ భరత్ నాయక్, సి. హెచ్. రంగయ్య, అప్పారావు, లక్ష్మణమూర్తి, సుదర్శన్ దొర, రామ్మోహనరావు, తహసీల్దార్లు, అధికారులు పాల్గొన్నారు.

## జూన్ 4 వరకు స్టేషన్ పరిధిలో 144 సెక్షన్ అమలు
### ఎస్సై ధనంజయ నాయుడు



**రావికమతం, మే 18, మేజర్‌న్యూస్:** పోలింగ్ ముగిసినప్పటికీ లెక్కింపు వరకు స్టేషన్ పరిధిలో 144 సెక్షన్ అమల్లో ఉందని ఎస్సై ధనుంజయ నాయుడు తెలిపారు. శనివారం ఆయన విలేఖ రులతో మాట్లాడుతూ సెక్షన్ 144 తో పాటు నెంబర్ 30 పోలీస్ ఎక్ట్ కూడ అమలులో ఉందన్నారు. ఈ విషయాన్ని ప్రతి గ్రామంలోనూ మైక్ ద్వారా కూడా ప్రచారం చేసామని చెప్పారు. ఈ రెండు సెక్షన్లు అమలులో ఉన్నందున జూన్ 4 వరకు ముగ్గురు ఘన ఎక్కువమంది ఒకే స్థానంలో ఉండరాదని తెలిపారు. సభలు, సమావేశాలు, ర్యాలీలు,ధర్నాలు ఈ కాలంలో పూర్తిగా నిషేధమన్నారు. దీనికి విరుద్ధంగా వ్యవహరించిన వారిపై కేసులు నమోదు చేస్తామని ఆయన హెచ్చరించారు.

## రావికమతంలో సామూహిక కుంకుమ పూజలు



**రావికమతం, మే 18, మేజర్‌న్యూస్:** శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి జన్మదినం సందర్భంగా మండల కేంద్రంలో సామూహిక కుంకుమ పూజలు నిర్వహించారు. అర్చకులు లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో స్థానిక శివాలయంలో శనివారం నిర్వహించిన ఈ ప్రత్యేక పూజా కార్యక్రమంలో ఆర్యవైశ్య మహిళలు పాల్గొన్నారు. వాసవి క్లబ్ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు జరిగాయి.

## బొబ్బిలిలో నారాయణ పుష్కరిణిని ధ్వంసం
### దర్యాప్తు చేపట్టాలని కోరుతున్న హిందూ ఉత్సవ సమితి సభ్యులు



**బొబ్బిలి, మే 18, మేజర్‌న్యూస్:** బొబ్బిలి శ్రీ వేణుగోపాలస్వామి ఆలయానికి సంబంధించిన డోలామండపానికి సమీపంలో గల 'నారాయణి పుష్కరిణి' శ్రీ వేణు గోపాలస్వామి తెప్పోత్సవం ప్రతి ఏటా నిర్వహించడం జరుగుతుంది. ఇటీవల చెరువులో ఉన్న శ్రీ లక్ష్మీనారాయణ ఆలయంలో ఉన్న విగ్రహములను, ఆలయ శిఖరమున గల కలశమును కొందరు దుండగులు తొలగించారు. దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో ఉన్న ఈ ఆలయానికి సంబందించిన సంపదను ధ్వంసం చేయ దంపై స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.. దోషులను కఠినంగా శిక్షించాల ని "హిందూ ఉత్సవ కమిటీ" డిమాండ్ చేస్తూ ఆర్డీవో, డీఎస్పీ కి ఫిర్యాదు చేశారు.

### మీడియేటర్లు ఎంపేనల్మెంట్‌కు
## దరఖాస్తులు ఆహ్వానం

**పార్వతీపురం, మే 18, మేజర్‌న్యూస్:** రాష్ట్ర సేవాధికార సంస్థకు మీడియేటర్లు (మధ్యవర్తిత్వం) వహించుటకు ఆసక్తిగల వ్యక్తుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు విజయనగరం జిల్లా సేవాధికార సంస్థ కార్యదర్శి, సివిల్ జడ్జి కె విజయ కళ్యాణి తెలిపారు. ఈ మేరకు శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. విజయనగరం, పార్వతీపురం మన్యం జిల్లాకు చెందిన వ్యక్తులు దరఖాస్తు చేయవచ్చని ఆమె చెప్పారు. అర్హులైన వ్యక్తులను ఎంపెనెల్మెంట్ జాబితాలో చేర్చడం జరుగుతుందని, ఇందుకు మే 25వ తేదీ లోగా దరఖాస్తులు సమర్పించాలని ఆమె తెలిపారు. మీడియేటర్లుగా వ్యవహరించుటకు ఆసక్తిగల విశ్రాంత న్యాయాధికారులు, బ్యూరొక్రాట్లు, న్యాయవాదులు, ఆచార్యులు, అధ్యాపకులు, ఉపాధ్యాయులు, స్వచ్ఛంద సంస్థలు, మహిళా సంఘాల సభ్యులు, వివిధ రంగాలలో నిష్ణాతులు దరఖాస్తు చేయవచ్చని, అందిన దరఖాస్తులను రాష్ట్ర సేవాధికార సంస్థకు పంపించడం జరుగుతుందని ఆమె చెప్పారు. ఎంపికైన వారికి శిక్షణ కల్పించడం జరుగుతుందని ఆమె అన్నారు.

### నేటి నుంచి వార్షిక
## కళ్యాణ మహోత్సవములు ప్రారంభం

### - ఈవో వివి సూర్యనారాయణ వెల్లడి
### - తోటపల్లి శ్రీకోదండరామ స్వామి ఆలయంలో కార్యక్రమం



**గరుగుబిల్లి, మే 18, మేజర్‌న్యూస్:** తోటపల్లి శ్రీకోదండరామస్వామి ఆలయంలో ఆదివారం నుండి ప్రారంభం కానున్న శ్రీకోదండరామ స్వామి వారి వార్షిక కళ్యాణ మహోత్సవములు ఘనంగా నిర్వహించేందుకు దేవస్థానం అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశామని దేవస్థానం కార్య నిర్వహణాధికారి వి వి సూర్యనారాయణ తెలిపారు. ఈమేరకు శనివారం స్థానిక విలేకరులతో మాట్లాడారు. వైశాఖశుద్ధ ఏకాదశి నుండి వైశాఖ శుద్ధ పౌర్ణమి వరకు వరకు పాంచాణిక దీక్షతో ఆలయ అర్చకులు వి వి అప్పలాచార్యులు ఆధ్వర్యంలో శ్రీ కోదండ రామస్వామి వార్షిక కళ్యాణ మహోత్సవములను ఘనంగా నిర్వహించనున్నామని వివి సూర్యనారాయణ వెల్లడించారు. ఈవార్షిక కళ్యాణ మహోత్సవములు సందర్భంగా ప్రత్యేక పూజాకార్య క్రమాలను నిర్వహించ నున్నామన్నారు. ఈమేరకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదములు స్వీకరించలని ఈవో సూర్యనారాయణ కోరారు.

### ఈశ్వర రావు కుటుంబ సభ్యులను
## పరామర్శించిన కొండపల్లి శ్రీనివాస్



**విజయనగరం కలెక్టరేట్, మే 18, మేజర్‌న్యూస్:** దత్తిరాజేరు మండలం మరడాం గ్రామానికి చెందిన తెలుగుదేశం కార్యకర్త నౌచర్ల ఈశ్వర్రావు అనారోగ్యంతో మరణించడం జరిగింది శనివారం వారి కుటుంబ సభ్యులను కలసి పరామర్శించి సానుభూతి తెలియపరచిన గజపతినగరం నియోజకవర్గం ఎన్. డి.ఏ కూటమి అభ్యర్థి కొండపల్లి శ్రీనివాస్, మండల పార్టీ అధ్యక్షులు చప్ప చంద్రశేఖర్ మాజీ జడ్పీటీసీ సభ్యులు మక్కువ శ్రీధర్ క్లస్టర్ ఇంచార్జ్ లు బంగారు నాయుడు, పెద్దింటి జగన్ , మరియు మండల గ్రామ పార్టీ నాయుకులు పాల్గొన్నారు.

# రాజియే రాజమార్గం



**విజయనగరం లీగల్, మే 18, మేజర్‌న్యూస్:** జాతీయ లోక్ అదాలత్ నిర్వహించబడునని ఆ రోజు పెండింగ్ లో వున్నా అన్ని కాంపౌండబుల్ క్రిమినల్ కేసులు, సివిల్ కేసులనురాజీ మార్గంలో లో పరిష్కరించబడునని గౌ శ్రీమతి కె.విజయ కళ్యాణి, సీనియర్ సివిల్ జడ్జి మరియు కార్యదర్శి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, విజయనగరం తెలిపారు. ఆ సందర్భంగా ఈ రోజు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, విజయనగరం, న్యాయ సేవాసదన్ లో ఉమ్మడి జిల్లా లైన విజయనగరం మరియు పార్వతీపురం లో వున్నా పోలీస్ స్టేషన్స్ పరిధిలో వున్నా సర్కిల్ ఇన్స్పెక్టర్స్ మరియు సబ్ ఇన్స్పెక్టర్స్ తో జరిగిన సమావేసంలో కె. విజయ కళ్యాణి, సీనియర్ సివిల్ జడ్జి మరియు కార్యదర్శి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ విజయనగరం వారు పాల్గొని సమావేశం నిర్వ హించారు. కాంపౌండబుల్ క్రిమినల్ కేసులు పరిస్కారం గురించి కేసుల రాజీ గురించి సమావేశం నిర్వహించడం జరిగింది ఎక్కువ సంఖ్య లో కాంపౌండబుల్ క్రిమినల్ కేసులు పరిష్కరించాలని పోలీస్ అధికారులకు చెప్పిరి రా బోయే జాతీయ లోక్ అదాలత్ లో ఎక్కువ సంఖ్య లో కేసులను పరిష్కరించవలసినదిగా కోరారు. ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న పిడిఎఫ్ బియ్యం పట్టివేత

### : సివిఎస్ డిటి స్వర్ణలత



**బొబ్బిలి, మే 18, మేజర్‌న్యూస్:** బొబ్బిలి నుండి అక్రమంగా తరలిస్తున్న 66 బస్తాలు (3,200) కేజీలు పిడిఎఫ్ బియ్యం ను శనివారం పట్టుకున్నట్లు సివిఎస్ డిటి అల్లు స్వర్ణలత తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బొబ్బిలి నుంచి పిరిడి వైపువ్యాన్‌లో పిడిఎఫ్ బియ్యం తరలిస్తున్నట్లు తెలియడంతో పెట్రోల్ బంక్ వద్ద పట్టుకున్నట్లు తెలిపారు. విజిలెన్స్ ఎస్ఐ రామారావు పాల్గొన్నారు.

## చేయూత లైబ్రరీలో విద్యార్థులకు పోటీలు



**లక్కవరపుకోట, మే 18, మేజర్‌న్యూస్:** మండలం లోని ఎల్ కోట తలారీ గ్రామం లో చేయూత స్వచ్ఛంద సంస్థ ఆద్వర్యము లో నడప బడుతున్న చేయూత లైబ్రరీ లో నిర్వహిస్తున్న ఉచిత వేసవి శిక్షణా శిబిరం లో శనివారం విద్యార్థులకు హ్యాండ్ రైటింగ్ పై పలు పోటీలు నిర్వహించారు గెలుపొందిన వారికీ రిటైర్డ్ ఉపాధ్యాయులు చేతుల మీదుగా బహుమతులు అందజేశారు ఈ పోటీలు ఇంగ్లీష్ ఉపాధ్యాయుల గుమ్మడి శ్రీనివాసరావు అద్వర్యం లో నిర్వహించారు ఇంగ్లీష్ రైటింగ్ లో ఈ పోటీలు నిర్వహించినట్లు శ్రీనివాస్ తెలిపారు చేతి రాత బాగుంటే కష్టపడి చదివిన అంశాన్ని అర్థం అయ్యేలా రాసి మంచి మార్క్స్ పొందగలం అని హాండ్ రైటింగ్ బాగున్న వల్లే 100కి 100 మార్క్స్ జరిగిన టెన్త్ ఇంటర్ పరీక్షలో తెచ్చుకున్నారని గుర్తుచేశారు ఉపాధ్యాయులు గుమ్మడి సన్యాసిరావు పాల్గొన్నారు.

### తలారి సత్యవతమ్మ పేరంటాలు జాతర

## సందర్భంగా జిల్లా స్థాయి టాలెంట్ టెస్ట్

**లక్కవరపుకోట, మే 18, మేజర్‌న్యూస్:** మండలంలోని ఎల్ కోట తలారీ గ్రామం లో గల శ్రీ సత్యవతమ్మ పేరంటాలు జాతర సందర్భంగా జిల్లా స్థాయి టాలెంట్ పరీక్షా ఈ నెల 20 వ తేదీన న తలారి గ్రామం లో నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు గుమ్మడి సత్యన్నారాయణ రామకృష్ణ బ్రదర్స్ తెలిపారు ఈ పరీక్షా 20 వ తేదీ 9 గంటల నుంచి 100 మార్కులకు నిర్వహితున్నట్లు వారు తెలిపారు తెలుగు (10 ) ఇంగ్లీష్ (10) జనరల్ నాలెడ్జ (10) రీజనింగ్( 10) మ్యాథ్స్ (20) సైన్స్ (20) సోషల్ (20) మొత్తం 100 మార్క్స్ కి ఎక్కువ మార్క్స్ తెచ్చుకున్న వారికీ బహుమతులు అందజేస్తామన్నారు ఈ పోటీలలో 6 నుంచి 10 వ తరగతి ఈ ఏడాది పాస్ అయిన విద్యార్థిని విద్యార్థులు పాల్గొన వచ్చున్నారు ఈ పోటీలలో పాల్గొన దలచిన వారు 9494777045 కి కాల్ చేసి పేర్లు నమోదు చేసుకోవలని సత్యన్నారాయణ తెలిపారు ప్రవేశ రుసుము ఏమి లేదన్నారు.

## ఉపాధి కూలికి కాటువేసిన విష పురుగు



**గొలుగొండ, మే 18, మేజర్‌న్యూస్:** ఉపాధి కూలీకి విష పురుగు కాటువేసింది. గొలుగొండ మండలం లింగంపేట పంచాయతీ రామచంద్రపురం గ్రామానికి చెందిన కోలా రాంబాబు శనివారం ఉదయం చీడికాడ సమీపంలోని కొండపోడులో ఉపాధి పనులు చేస్తున్నాడు. ఈ మేరకు పని చేస్తున్న సమయంలో విష పురుగు కాటు వేసింది. దీంతో తీవ్ర నొప్పితో కృష్ణదేవిపేట పీహెచ్‌సికి వెళ్లగా అక్కడ వైద్య సేవలు పొందాడు.

## అరకు ఘాట్ రోడ్డులో లారీ బోల్తా



**అరకులోయ, మే 18, మేజర్‌న్యూస్:** అరకులోయ ఘాట్ రోడ్డులో ఓ లారీ అదుపుతప్పి శనివారం ఉదయం బోల్తా పడింది. మైదాన ప్రాంతం నుండి అరకులోయ వైపుకు వస్తున్న భారీ లారీ దముకు గ్రామ సమీపంలోని మలుపు రోడ్డు వద్ద ప్రమాదానికి గురైంది. ఈ సంఘటనలో లారీడ్రైవర్, క్లీనర్ కు ఎటువంటి ప్రాణ నష్టం సంభవించలేదు. మలుపు వద్ద భారీ లారీ అదుపుతప్పి బోల్తాపడడంతో వాహనాల రాకపోకలకు కొంత అంతరాయం కలిగింది.

# కొనసాగుతున్న వేసవివిజ్ఞాన శిబిరం

### గ్రంథాలయ నిర్వాహకులు మధుసూదనరావు

**గరుగుబిల్లి, మే 18, మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలోని శాఖా గ్రంధాలయంలో నిర్వహిస్తున్న వేసవి విజ్ఞాన శిబిరం కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు పలు కార్య క్రమాలను నిర్వహిస్తున్నారు. ఈమేరకు గ్రంథాలయంలో సుభాష్ చంద్రబోస్ జీవిత చరిత్రను విద్యార్థులకు చదివి వినిపించారు. అదే విధముగా పద్యములు చదివించడంతో పాటు వాటి అర్థంను వివరించారు. అదేవిధంగా ఆటల పోటీలను నిర్వహించామని శాఖా గ్రంధాలయం నిర్వాహకులు నల్ల మధుసూద నరావు తెలిపారు. అదేవిధంగా ప్రతిరోజు వేసవి విజ్ఞాన శిబిరం కార్యక్రమంలో భాగంగా పలు కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని ఈసందర్భంగా మధుసూదనరావు పేర్కొన్నారు. ప్రతిరోజు ఉదయం ఎనిమిది గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు కార్యక్రమంను నిర్వహించడం జరుగుతుంద న్నారు. ఈవేసవి విజ్ఞానశిబిరంలో విద్యార్థులు అధికసంఖ్యలో



పాల్గొంటున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమములో అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

# అక్రమంగా తరలిస్తున్న 'గ్రావెల్'



**సంతబొమ్మాళి, మే 18, మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలో నడిబొడ్డున ఉన్న గ్రావెల్ మట్టి కోసం కొండని సైతం దర్జాగా జెసిబిలతో తవ్వుకుంటూ ట్రాక్టర్లు తో తరలించి కుంటున్నారు. ఇదంతా మండల కార్యాలయం, తహసిల్దార్ కార్యాలయాలకు, పోలిస్ స్టేషన్‌కు కూతవేటు దూరంలో ఉన్న ఈ కొండను కొందరు దర్జాగా తవ్వకాలు జరుపుతున్నా అధికారులు చూసి చూడని వైఖరిని ప్రదర్శిస్తున్నారని పలువురు బహిరంగంగా విమర్శిస్తున్నారు. మైన్స్ అధికారులు కళ్ళు గప్పి యదేచ్ఛగా సాగుతున్న మైన్స్ అక్రమ తరలింపు వ్యవహారం పోలీసులు రెవెన్యూ అధికారుల సహకారంతో జరుగుతుందని బహిరంగ విమర్శలు వినిపిస్తున్నాయి. అదే సామాన్య మానవుడు చేస్తే తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని బడాబాబులకు మాత్రం చూసీచూడనట్లుగా వదిలేస్తున్నారని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

కొండను ఎవరు ఎందుకు ఇలా అక్రమంగా తవ్వకాలు జరుపుతున్నారో, గ్రావెల్ మట్టి ఎక్కడికి తరలి పోతోందని స్థానికుల్లో పలు విమర్శలు గట్టిగా వినిపిస్తున్నాయి. కొండ గ్రావెల్ ను విశ్వ సముద్ర కంపెనీ పోర్టు కోసం తరలిస్తుండగా, కొంతమంది అక్రమార్కులు వారి కళ్ల గప్పి గ్రావెల్ తరలుస్తూ లక్షలాది రూపాయలు సొమ్ము చేసుకుంటున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీనిపై మైన్స్ అధికారులకు వివరణ కోరెందుకు ఫోన్ చేయగా అందుబాటులోకి రాలేదు.

# జిల్లా కలెక్టర్‌కు యుటిఎఫ్ వినతి పత్రం

### - ఎన్నికల విధులలో పాల్గొన్న ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి
### - కలెక్టర్‌కు అభినందనలు తెలియజేసిన యుటిఎఫ్
### - సజావుగా ఎన్నికల నిర్వహణలో కలెక్టర్ కృషి అమోఘం

**శ్రీకాకుళం, మే 18, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ యుటిఎఫ్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కు ఎన్నికల సమస్యలపై ప్రాతినిధ్యం చేయడం జరిగింది. ఎన్నికల సజావుగా నిర్వహించుటలో ముఖ్యపాత్ర వహించిన కలెక్టర్ యూ. టీ. యఫ్ పక్షాన అభినందనలు తెలియజేస్తూ కొన్ని సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకు వెళ్లడం జరిగింది. 1.ఎన్నికల విధులు నిర్వహించిన ఉపాధ్యాయులందరికీ డ్యూటీ సర్టిఫికెట్ మంజూరు చేయాలని. 2.ఎన్నికల విధులులో భాగంగా రిసీవింగ్ సెంటర్లో 14వ తేదీ ఉదయం వరకు విధులు నిర్వర్తించినందున 14వ తేదీకి కూడా పిఒ,ఏపీఓ,ఓపిఓలకు రెమ్యూనరేషన్ చెల్లించాలని 3.హోమ్ ఓటింగ్ విధులు నిర్వహించిన వారికి ట్రైనింగ్ నిమిత్తం రెమ్యూనరేషన్ చెల్లించాలని. 4.రిజర్వు విధుల్లో ఉన్నవారిలో కొంతమందికి రెమ్యూనరేషన్ చెల్లింపులు వ్యత్యాసాన్ని సరి చేయాలని ప్రాతినిధ్యం చేయడం జరిగింది. కలెక్టర్ స్పందిస్తూ ఎన్నికల నిర్వహణలో భాగస్వామ్యమైన సిబ్బందికి అభినందనలు తెలియజేస్తూ డ్యూటీ సర్టిఫికెట్ వెంటనే అందజేస్తామని, ఎన్నికల బడ్జెట్‌ను సరి చూసి అవకాశమున్న ప్రాప్తికి 14వ తేదీకి కూడా రెమ్యూనరేషన్ మంజూరు చేసే విషయం పరిశీలిస్తామని, మిగిలిన సమస్యలను వెంటనే పరిష్కా



రం చేస్తామని హామీ ఇచ్చారు. కలెక్టర్ అందించిన ప్రాతినిధ్యం లో యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి యస్.కిషోర్ కుమార్ ,జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎల్ బాబురావు బి శ్రీరామ్మూర్తి ,జిల్లా కోశాధికారి బి రవికుమార్ ,రాష్ట్ర కౌన్సిలర్ పి. అప్పారావు, జిల్లా నాయకులు ఎల్ కోదండరామయ్య పాల్గొన్నారు.

# శ్రీ వెంకన్న కళ్యాణానికి ఏర్పాట్లు పూర్తి



**అరకులోయ, మే 18, మేజర్‌న్యూస్:** అరకులోయలో కొలువుదీరిన కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వరస్వామి వారి కళ్యాణానికి ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఈ నెల 19వ తేదీ ఆదివారం శ్రీ వెంకన్న కళ్యాణానికి భక్తులు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేశారు. అలివేలు మంగా, పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణాన్ని భక్తులు వైభవోపేతంగా నిర్వహించడానికి చర్యలు తీసుకున్నారు. పెండ్లి మాటలు పూర్తయిన తర్వాత ఆదర్శ దంపతుల సమక్షంలో శ్రీ వెంకన్న కళ్యాణం నిర్వహించనున్నారు. ఘనంగా జరిగే స్వామివారి కళ్యాణంలో పాల్గొనాల్సిందిగా కోరుతూ అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ ఎం.విజయసునీత, పాడేరు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి వి.అభిషేక్, జిల్లా ఎస్పీ, జిల్లా జాయింట్ కలెక్టర్, పాడేరు సబ్ కలెక్టర్, ఎమ్మెల్యే, వివిధ ప్రభుత్వ శాఖల ఉన్నతాధికారులు రాజకీయ నాయకులను కళ్యాణోత్సవ కమిటీ ప్రతినిధులు ఆహ్వానించారు. శ్రీ వెంకన్న కళ్యాణాన్ని పురస్కరించుకొని అరకులోయ పట్టణంలో విద్యుద్దీపాలంకరణను చేపట్టారు. ఈ మేరకు స్థానిక శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవాలయానికి అనుకొని ఉన్న కళ్యాణ మండపం వద్ద జరగనున్న స్వామివారి కళ్యాణ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆలయ అభివృద్ధి కమిటీ, కళ్యాణోత్సవ కమిటీ ప్రతినిధులు కోరారు. సార్వత్రిక ఎన్నికల రోజు, ఆ తర్వాత రాష్ట్రంలో కొనసాగుతున్న హింసకాండ నేపథ్యంలో శాంతి భద్రతలను పరిరక్షించడంలో భాగంగా ఎన్నికల ఫలితాలు వెలువడి, ప్రభుత్వం ఏర్పాటయ్యేంతవరకు ఎటువంటి సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టకూడదనే నిర్ణయానికి వచ్చిన ఎన్నికల కమిషన్ జారీ చేసిన ఉత్తర్వుల మేరకు ఎటువంటి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం లేదని కళ్యాణోత్సవ కమిటీ చైర్మన్ అప్పలరామ్ తెలిపారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్న నేపథ్యంలో ప్రభుత్వ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణను తాత్కాలికంగా వాయిదా వేశామన్నారు. తాత్కాలికంగా వాయిదా పడ్డ ఈ సాంస్కృతిక కార్యక్రమాలను వచ్చేనెల 15వ తేదీన నిర్వహించాలని కమిటీ నిర్ణయం తీసుకుందని ఆయన చెప్పారు. సాంస్కృతిక కార్యక్రమాలు మినహా మిగతా అన్ని కార్యక్రమాలు యధావిధిగా జరుగుతాయని, ఈ విషయాన్ని ప్రజలు, భక్తులు గమనించి సహకరించాలని ఆయన కోరారు.

### కన్యకా పరమేశ్వరి అమ్మవారి శోభాయాత్ర

# వాహనాన్ని లాంచనంగా ప్రారంభించిన స్వామి

**విజయనగరం టౌన్, మే 18, మేజర్‌న్యూస్:** భక్తుల పాలిటి కొంగు బంగారం, ఆర్యవైశ్యుల ఆరాధ్య దైవం శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతిని పురస్కరించుకుని పట్టణంలో శోభాయాత్ర కనుల పండుగగా నిర్వహించారు. శోభాయాత్ర వాహనాన్ని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి లాంచనంగా ప్రారంభించారు. అంతకుముందు కన్యకా పరమేశ్వరి అమ్మవారిని ఆయన దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. స్వర్ణశోభితమైన చీరలో అలంకృతమైన అమ్మవారు భక్తులకు దివ్య ఆశీస్సులను అందజేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి మాట్లాడుతూ కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆశీస్సులు ప్రతి ఒక్కరి పైన ఉండాలన్నారు. ప్రజలను చల్లగా కాపాడుతూ వారి ఆకాంక్షలను నెరవేరుస్తూ అమ్మవారు చల్లని తల్లిగా విరాజిల్లుతున్నారని అన్నారు. కన్యకాపరమేశ్వరి జయంతిని పురస్కరించుకుని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారన్నారు. కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతోత్సవాల ఘనంగా జరిగాయన్నారు.అదే విధంగా ఈరోజు ఉదయం సాలూరు చేరుకున్న డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి సతి సమేతంగా అమ్మవారిని దర్శించుకుని



పూజలు చేశారు. స్థానిక ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు కేజీ బంగారంతో తయారుచేసిన చీరను డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి ఆయన సతీమణి కోలగట్ల రమణి చేతుల మీదుగా అమ్మవారి కి సమర్పించారు. ఈ సందర్భంగా అధిక సంఖ్యలో భక్తులు హాజరయ్యారు. విజయనగరం కన్యకా పరమేశ్వరి దేవస్థానం చైర్మన్ నారాయణం శ్రీనివాసరావు, ప్రతినిధులు కుమ్మరిగంటి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# శాంతి భద్రతల పరిరక్షణకు పజలు సహకరించాలి

**తెర్లాం, మే 17, మేజర్‌న్యూస్:** ఈ నెల 13 న జరిగిన ఎన్నికల పోలింగ్ ముగిశాక గ్రామాల్లో ఎలాంటి విభేదాలు కు పోకుండా శాంతి భద్రతల పరిరక్షణకు ప్రజలు సహకరించాలని బొబ్బిలి డిఎస్పీ శ్రీనివాస పిలుపు నిచ్చారు. .శనివారం రాత్రి సుందరా డ నేమలాం కూనాయ వలస గ్రామాల్లో అవగాహన సదస్సు లు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంతవరకు ఎన్నికల నియమావళి నీ ఎలా పాటించ రో ఇప్పుడు కూడా అదే విధంగా పాటించాలన్నారు. జూన్ 4 న ఎన్నికల కౌంటింగ్ రోజున కూడ ప్రశాంత వాతావరణం కలిగించాలని అలాగే గెలుపు ఓటములు దైవా దీనాలని అందుకు ప్రజలు సహనం కలిగి మసలు కొవాలని ప్రజలను కోరారు. జిల్లా ఎస్ వి దీపికా పాటిల్ ఆదే నుసారం గ్రామాల్లో అవగాహన సదస్సు లు ఏర్పాటు చేస్తున్నామని ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఆయన తో పాటు ఎస్. ఐ. ఆర్.రమేష్ పోలీసులు ప్రజా ప్రతినిదులు యువత ప్రజలు పాల్గొన్నారు.



## గ్రామీణ వైద్యుల సంఘం కోశాధికారి మృతి



**విజయనగరం కలెక్టరేట్, మే 18, మెజర్‌న్యూస్:** ఉత్తరాంధ్ర సామాజిక గ్రామీణ వైద్యుల సంఘం విజయనగరం జిల్లా కోశాధికారి ఉమాశంకర్ అనారోగ్య సమ స్యతో శనివారం మృతి చెందారు. కొద్దిరోజులుగా నిమోనియా, షుగర్ వ్యాధులతో మంచానికే పరిమితమైన ఆయన ఆరోగ్యం మరింత క్షీణించడంతో విశాఖ కెజిహె చ్‌లో శుక్రవారం చేరారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఆయన తుది శ్వాస విడిచారు. ఉమాశంకర్ మృతి పట్ల గ్రామీణ వైద్యుల సంఘం ఉత్తరాంధ్ర జిల్లాల జోనల్ అధ్యక్షులు జంగం జోషీ, జిల్లా అధ్యక్షులు చిరంజీవి, కార్యదర్శి కోట్ల పైడిరాజు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసి వారి కుటుంబానికి సంతాపాన్ని తెలియజేశారు.

### 21న అండర్ -16 బాలుర

## క్రికెట్ జట్టు ఎంపిక పోటీలు

**విజయనగరం కలెక్టరేట్, మే 18, మెజర్‌న్యూస్:** ఈ నెల 21న (మంగళవారం) అండర్ - 16 బాలుర జిల్లా క్రికెట్ జట్టు ఎంపిక పోటీలు నిర్వహించడం జరుగుతుందని జిల్లా క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి ఎం ఎల్ ఎన్ రాజు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కేంద్రం శివారు విజ్జీ క్రికెట్ ప్రాంగణంలో నిర్వహించే ఎంపిక పోటీలకు హాజరయ్యే క్రీడాకారులు 2008 సెప్టెంబర్ 1 తరువాత జన్మించిన వారై ఉండాలని తెలిపారు. అలాగే పోటీలకు హాజరయ్యే వారు ఒరిజినల్ ఆధార్ కార్డు, జన్మదిన ధ్రువపత్రం, గత మూడేళ్ళ స్టడీ సర్టిఫికెట్స్ తీసుకొని రావాలన్నారు. ఎంపిక పోటీలు ఉదయం 6.30 గంటలకు ప్రారంభమవుతాయని, క్రీడాకారులు వైట్ డ్రెస్, సొంత కిట్ తో హాజరు కావాలని ఆయన కోరారు.

## కరుణించిన వరుణుడు చల్లబడ్డ వాతావరణం



**పార్వతీపురం, మే 18, మేజర్‌న్యూస్:** వరుణుడు కరుణించాడు వర్షం కురిపించాడు పార్వతి పురం మన్యం జిల్లా చల్లబడింది. గత 45 రోజులుగా ఇటు ఎన్నికల వేడి అటు వేసవి తాపం తో ఒక్క పూతకు గురైన ప్రజలు ఒక్కసారిగా ప్రశాంతంగా ఊపిరి పీల్చుకున్నట్ల అయ్యింది. మరింత ముఖ్యంగా వేసవి రైతందానికి మినిమ పెసర వంటి పంటలకు ఆరుతడి అందడంతో వారి గుండెల్లో నిబ్బరం చోటుచేసుకుంది. వర్షాలు లేక ఎండనపడిన తేలుకు ఓతమిచ్చే విధంగా శనివారం సాయంత్రం జిల్లా వ్యాప్తంగా వర్షం ఉరుములతో కూడిన పడటంతో రైతుల్లో హర్షం వ్యక్తం అయింది. కేవలం ఉరుములు మెరుపులతోనే వరల్డ్ శాంతించడంతో ఎక్కడ ఎటువంటి అవాంఛనీయ ప్రమాదకర సంఘటనలు చోటుచేసుకోకుండా ప్రశాంతంగా వాతావరణం చల్లబడింది అని చెప్పవచ్చు. ఏది ఏమైనా ఈ తొలకరి జల్లు అటు ప్రజలకు ఇది రైతులకు మేలు చేకూర్చుందని సర్వత్ర చర్చించుకోవడం గమనార్హం.

## అల్లర్లు సృష్టిస్తే కఠిన చర్యలు సిఐ తిరుమలరావు



**రామభద్రపురం, మే 18, మేజర్‌న్యూస్:** మండల పరిధిలో కొండకేంగవ కోటసిర్లాం గ్రామంలో బొబ్బిలి సి ఐ తిరుమలరావుశనివారం సాయంత్రం గ్రామ ప్రజలతో సమావేశం నిర్వహించారు సార్వత్రిక ఎన్నికలు సజావుగా సాగాయని ప్రజలందరూ ఐకమత్యంతో మెలగాలని ఏటువంటి తవుల లేకుండా ప్రజలందరూ సోదర భావంతో మెలగాలని ఆయన సూచించారు జూన్ 4న ఎన్నికల ఫలితాలు దృష్టిలో ఉంచుకుని ఇరు వర్గాలు ఎటువంటి తగులుకు పాల్పడిన కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు గ్రామాల్లో కొంతమందిపై బైండ్ వర్ కేసులు నమోదు చేశామని వారిని దృష్టిలో ఉంచుకుని ప్రతి ఒక్కరు ప్రజలు సక్రంగా ఉండాలని ఆయన అన్నారు గ్రామ పెద్దలు సర్పంచ్ ప్రతినిధి కంచిపల్లి కోటి వైస్ ఎంపీపీ బెల్లన ప్రసాద్ యువ నాయకుడు బెలన్న ప్రసాద్ గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

### ఘనంగా శ్రీపోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి

## అరాధన మహోత్సవాలు



**గొలుగొండ, మే 18, మేజర్‌న్యూస్:** శ్రీశ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి అరాధన మహోత్సవాలను శనివారం గొలుగొండ మండలం ఏఎల్ పురం గ్రామంలోని బ్రహ్మంగారి గుడి వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెల్లవారుజాము నుంచి స్వామివారిని భారీ ఎత్తున భక్తులు దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ఆలయ నిర్వాహకులు అన్ని చర్యలు చేపట్టారు. అనంతరం మధ్యాహ్నం అన్నసమారాధన కార్యక్రమం ఏర్పాటు చేశారు.

### తెలంగాణ ఎంసెట్‌లో

## మొదటి ర్యాంకు శభాష్ జ్యోతిరాదిత్య



**పాలకొండ, మే 18, మేజర్‌న్యూస్:** మండలం యరకారాయపురం గ్రామంలో గతంలో నివాసమున్న సతివాడ జోత్యిరాదిత్య తెలంగాణ ఎంసెట్‌లో మొదటి ర్యాంకు సంపాదించుకున్నాడు. ఎల్.కేజి, యు.కేజి పట్టణంలో నవోదయ మోడల్ స్కూల్లో చదువుకున్నాడు. అనంతరం జ్యోతిరాదిత్య కుటుంబం శ్రీకాకుళంలో నివాసం ఉన్నారు. పదవ తరగతి వరకు విజయవాడ కె. కె. ఆర్ గౌతమి స్కూల్లో చదువుకుని, ఇంటర్ విజయవాడ నారాయణ జూనియర్ కాలేజ్ లో చదువుకుని 953 మార్కులు సంపాదించాడు. జె.ఇ.ఇ మెయిన్స్ లో 116వ ర్యాంకు సంపాదించుకున్నాడు. తండ్రి మోహన్ రావు ఎచ్చెర్లలో సాంఘిక సంక్షేమ శాఖలో ఉద్యోగి, తల్లి హైమవతి శ్రీకాకుళం ఆర్టీసీ డిపోలో ఉద్యోగి, తమ కుమారుడుకు ఇంత మంచి ర్యాంకు రావడం పట్ల ఆనందం వ్యక్తం చేస్తున్నారు.